RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 46, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, బుధవారం - 21 - మే - 2025 , వెల రూ.5/-

## లేడీ కాదు కిలేడీ...

### 7 నెలల్లో 25 మందిని పెళ్లాడిన మహిళ




పెళ్లి చేసుకుని వరుడిని దోచుకోవడం, పారిపోవడమే పని

అండర్ కవర్ ఆపరేషన్ తో భోపాల్ లో అరెస్టు చేసిన పోలీసులు

పెళ్లిళ్ల రాకెట్ లో సభ్యురాలని గుర్తించినట్లు వెల్లడి

### మరోసారి గొప్పలు చెప్పుకున్న పాక్ ప్రధాని...

## ఐఎన్ఎస్ విక్రాంత్ పై దాడి చేశారట!

ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ కు బుద్ధి చెప్పిన భారత్



అబద్ధాలతో పాక్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ఆ దేశ పీఎం

పాక్ దాడిలో ఐఎన్ఎస్ విక్రాంత్ కు తీవ్ర నష్టం కలిగిందని వ్యాఖ్య

### బైడెన్ క్యాన్సర్ ను ఇన్ని రోజులు

## ఎందుకు బయటపెట్టలేదు?: ట్రంప్

బైడెన్ క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యంపై ట్రంప్ ప్రశ్నలు




గ్లీసన్ స్కోరు 9 చాలా తీవ్రం, ఎందుకు దాచారని ప్రశ్న

ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమన్న ట్రంప్




### ఇండియాలో పెరుగుతున్న కరోనా జేఎన్.1 కేసులు...

### వ్యాధి లక్షణాలు ఇవే!

- పెరుగుతున్న కరోనా కేసులతో భారత్ లో ఆందోళన
- నిన్నటికి దేశ వ్యాప్తంగా 257 యాక్టివ్ కేసులు
- కొత్త వేరియంట్ కు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఉందంటున్న నిపుణులు

### పేర్లు రాసిపెట్టుకోండి...

## సినిమా చూపిస్తాం

### మరోసారి వార్నింగ్ ఇచ్చిన జగన్

★కూటమి ప్రభుత్వం, అధికారులకు జగన్ తీవ్ర హెచ్చరిక

★అన్యాయాలు చేస్తే ఎవరినీ వదిలేది లేదని వార్నింగ్

★రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన సాగుతోందని విమర్శ

అమరావతి: వైసీపీ అధినేత జగన్ మరోసారి కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమయం వచ్చినప్పుడు కచ్చితంగా "సినిమా చూపిస్తాం"



అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం మిగతా..2లో

# నెలకు రూ.2 వేల కోట్లు

# ఖర్చుచేయనున్న ప్రభుత్వం




- 5 లక్షల మందికి 'యువవికాసం'
- జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ
- 3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని లక్ష్యం

హైదరాబాద్: నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకం కింద తొలిఏడాది 5 లక్షల మందికి మంజూరుపత్రాలు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్లు చొప్పున ఖర్చుచేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసేందుకు సంక్షేమశాఖలు సిద్ధమయ్యాయి. క్షేత్రస్థాయి పరిశీలన.. మిగతా..2లో

### కార్పొరేషన్లవారీగా లక్ష్యాలు.. దరఖాస్తులు

| కార్పొరేషన్ | యూనిట్ల లక్ష్యం | వచ్చిన దరఖాస్తులు |
|---|---|---|
| ఎస్సీ | 1.44 లక్షలు | 3.92 లక్షలు |
| ఎస్టీ | 91 వేలు | 1.83 లక్షలు |
| బీసీ | 1.55 లక్షలు | 8.01 లక్షలు |
| ఈబీసీ | 51 వేలు | 37 వేలు |
| మైనార్టీ | 45 వేలు | 2.04 లక్షలు |
| క్రిస్టియన్ మైనార్టీ | 5 వేలు | 4,600 |

### నిజాన్ని నిర్భయంగా చెప్పడం

## ప్రకాశం పంతులు నైజం

- టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతికి మంత్రి లోకేశ్ నివాళి
- ఆంధ్ర రాష్ట్ర తొలి సీఎంగా ప్రగతికి బాటలు వేశారన్న లోకేశ్
- ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేశారని కితాబు
- స్వాతంత్ర్య ఉద్యమం, స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వెల్లడి
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఉద్ఘాటన

అమరావతి: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ,



విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ప్రకాశం పంతులు సేవలను, ఆశయాలను ఈ సందర్భంగా లోకేశ్ మిగతా..2లో




### ముందుగానే వచ్చేస్తున్న నైరుతి రుతుపవనాలు...

### నాలుగు రోజుల్లో కేరళలోకి ఎంట్రీ

- ప్రస్తుతం అండమాన్, శ్రీలంకలో విస్తరించిన రుతుపవనాలు
- సుమారు 10 రోజుల ముందుగానే కేరళను తాకనున్న వైనం
- జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయన్న అధికారులు

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

- రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం, అంతర్గత భద్రతకు ముప్పు: పవన్
- వారికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డుల జారీపై తీవ్ర ఆందోళన
- కొందరు అధికారుల సాయంతోనే రోహింగ్యాలు స్థిరపడుతున్నారని పవన్ అనుమానం
- గతంలో బెంగాల్ నుంచి ఏపీకి భారీగా వలస వచ్చిన వైనం
- ఈ అంశంపై పోలీసులకు లేఖ రాశానని వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి

అమరావతి: రోహింగ్యాల అక్రమ వలసలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేయడమే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు కూడా పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ యంత్రాంగంలోని వ్యక్తుల సహకారంతోనే రోహింగ్యాలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, వారికి సులభంగా ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు కూడా అందుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ ఇవాళ జాతీయ మీడియాతో మాట్లాడారు. గతంలో, ముఖ్యంగా 2017-18 సంవత్సరాల మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుంచి పెద్ద సంఖ్యలో రోహింగ్యాలు బంగారం పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వలస వచ్చారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. మయన్మార్‌కు చెందిన ఈ



రోహింగ్యాల వలసల వల్ల స్థానిక యువత తీవ్రంగా నష్టపోతోందని, వారికి దక్కాల్సిన ఉద్యోగావకాశాలు చేజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాలన్నది ఎప్పటినుంచో ఉన్న ప్రధాన డిమాండ్. తెలంగాణ ఉద్యమంలోనూ ఇది కీలక నినాదం. కానీ, దేశ సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలు ఇక్కడే తిష్టవేసి, మన యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు" అని పవన్ పేర్కొన్నారు. వారికి మన దేశంలో స్థిరపడేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు ఎలా లభిస్తున్నాయన్న దానిపై ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. "మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు మిగతా..2లో

### వాళ్ల కంటే మిన్నగా పోలీసులు

## అప్రమత్తంగా ఉండాలి

సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



- ఉగ్రవాదులకు దక్షిణాది రాష్ట్రాలు సున్నిత లక్ష్యాలని వ్యాఖ్య
- డీజీపీకి లేఖ రాసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరానని వెల్లడి
- తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశం



### తిరుమల లో యాంటీ డ్రోన్ టెక్నాలజీ

- అన్యమతస్తులను బదిలీ, భక్తుల కోసం ఇక- పాలక మండలి కీలక నిర్ణయాలు..!!
- స్విమ్స్ ఆస్పత్రిలో ఖాళీలను భర్తీ చేయటంతో పాటుగా టీటీడీ ఉద్యోగుల పదోన్నతుల పైనా చర్చ మిగతా..2లో

### పాతబస్తీ అగ్నిప్రమాదంపై

## ఉన్నతస్థాయి దర్యాప్తు...

### ఆరుగురు అధికారులతో కమిటీ

- పాతబస్తీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వ దర్యాప్తు
- 17 మంది మృతి చెందిన ఘటనపై ఆరుగురు సభ్యుల కమిటీ
- ప్రమాద కారణాలు, సహాయ చర్యలపై నివేదిక కోరిన ప్రభుత్వం
- భవిష్యత్తులో నివారణ చర్యలపైనా సూచనలు చేయనున్న కమిటీ
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కమిటీ ఏర్పాటు మిగతా..2లో



## కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు!

### కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి నోటీసులు

- నోటీసులు జారీ చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- వివరణ ఇచ్చేందుకు 15 రోజుల గడువు
- నిర్దిష్ట తేదీలను కూడా కమిషన్ ఖరారు
- కేసీఆర్ జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలి



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు విచారణ కమిషన్ నోటీసులు జారీ చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్‌తో పాటు, ఆయన ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్ రావు, బీజేపీ ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై వివరణ ఇచ్చేందుకు ఈ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై తమ వాదనలు వినిపించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆదేశించింది. ఇందుకోసం నిర్దిష్ట తేదీలను కూడా కమిషన్ ఖరారు చేసింది. కేసీఆర్ జూన్ 5వ మిగతా..2లో

## మరోసారి గొప్పలు చెప్పుకున్న పాక్ ప్రధాని...
# ఐఎన్ఎస్ విక్రాంత్ పై దాడి చేశారట!

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ కు గట్టి బుద్ధి చెప్పినప్పటికీ, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మాత్రం తమ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలకు తెరలేపారు. భారత్‌పై విజయం సాధించామంటూ, ముఖ్యంగా భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ను ధ్వంసం చేశామని ఆయన చెప్పిన మాటలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. కరాచీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్... పాక్ నావికాదళం, వైమానిక దళాలను ప్రశంసిస్తూ గొప్పలు చెప్పుకున్నారు. "భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంగా, కేవలం 400 నాటికల్ మైళ్ల దూరంలోకి వచ్చింది. అయితే, మన వైమానిక దళం విక్రాంత్‌పై దాడి చేసి తీవ్ర నష్టం కలిగించింది. మన దెబ్బకు ఐఎన్ఎస్ విక్రాంత్ వెనక్కి భారత్ వైపు పారిపోయింది" అంటూ షెహబాజ్ షరీఫ్ పచ్చి అబద్ధాలు చెప్పారు.

## బైడెన్ క్యాన్సర్ ను ఇన్ని రోజులు
# ఎందుకు బయటపెట్టలేదు?: ట్రంప్

అమెరికా: అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ సోకినట్లు వెల్లడైన విషయం తెలిసిందే. అయితే, ఈ రోగ నిర్ధారణ విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు కీలక ప్రశ్నలు లేవనెత్తారు. బైడెన్ ఆరోగ్యం గురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జో బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు ఆయన కార్యాలయం ఆదివారం అధికారికంగా ప్రకటించింది. గ్లీసన్ స్కోరింగ్ విధానంలో ఆయన క్యాన్సర్ తీవ్రతను అంచనా వేయగా, స్కోరు 9గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఈ స్కోరు క్యాన్సర్ వేగంగా వ్యాపించే అవకాశాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "బైడెన్‌కు క్యాన్సర్ సోకిందన్న విషయం ఇన్ని రోజుల తర్వాత తెలియడం నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. గ్లీసన్ స్కోర్ 9కి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది. గతంలో ఇదే వైద్యుడు బైడెన్ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ఇది కేవలం రాజకీయ అంశం కాదు, మన దేశ భద్రతకు సంబంధించిన విషయం. క్యాన్సర్ విషయాన్ని ఇప్పటివరకు ఎందుకు బయటకు వెల్లడించలేదు? ప్రజలకు దీని గురించి పూర్తి వాస్తవాలు తెలియాలి. కొందరు నిజాలు చెప్పడం లేదు, ఇది మరో పెద్ద సమస్యగా మారుతుంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మరోవైపు, జో బైడెన్ భార్య జిల్ బైడెన్‌పై డొనాల్డ్ ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ తీవ్ర విమర్శలు చేశారు. జిల్ బైడెన్ ఒక "నకిలీ వైద్యురాలు" అంటూ ఆయన ఆరోపించారు. డాక్టర్ అయినప్పటికీ తన భర్తలో క్యాన్సర్ లక్షణాలను గుర్తించలేకపోవడంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

# లేడీ కాదు కిలేడీ...
## 7 నెలల్లో 25 మందిని పెళ్లాడిన మహిళ

ఢిల్లీ: వయసు పైబడుతున్నా వివాహం కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు. నగలు, నగదుతో కొత్త పెళ్లికూతురు పారిపోయిందని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అండర్ కవర్ ఆపరేషన్ చేపట్టి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సోమవారం భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను ఇదేవిధంగా మోసం చేసిందని బయటపడింది. మహిళ వెనకున్న పెళ్లిళ్ల రాకెట్ ను ఛేదించిన పోలీసులు.. నిందితురాలిని అరెస్టు చేసి ఆమె గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్ కు మకాం మార్చింది. భోపాల్ లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల రాకెట్ తో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. సంబంధం కుదిర్చిపెడతామని చెప్పి భారీగా కమీషన్ వసూలు చేసి అనురాధ ఫొటో చూపించేవారు. ఆపై చట్టబద్ధంగా వివాహం జరిపించేవారు. ఆ తర్వాత అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే, ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు ఒక కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా నమ్మించి పంపారు. ఏజెంట్ తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. ప్రత్యక్షంగా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో రోష్ని, రఘుబీర్, గోలు, మజ్‌బూత్ సింగ్ యాదవ్, అర్జున్ అనే మరికొందరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## పాతబస్తీ అగ్నిప్రమాదంపై
# ఉన్నతస్థాయి దర్యాప్తు...
## ఆరుగురు అధికారులతో కమిటీ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రమాదానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు సూచించేందుకు ఆరుగురు సీనియర్ అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కమిటీ వివరాలను వెల్లడించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సహాయక చర్యల్లో వివిధ శాఖల పనితీరుపై ఈ కమిటీ నిశితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. అంతేకాకుండా, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలను కూడా సూచించాలని కమిటీని కోరారు. ఈ కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఇలాంటి అగ్నిప్రమాదాలు మళ్లీ జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని ఆయన నొక్కి చెప్పారు. కమిటీ నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటారు. కాగా, గుల్జార్ హౌస్ చౌరస్తా సమీపంలోని ఒక భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. కింది అంతస్తులో దుకాణాలు ఉండగా, పై రెండు అంతస్తుల్లో వ్యాపారి కుటుంబం నివసిస్తోంది. ప్రమాదం జరిగిన రోజే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇంత పెద్ద దుర్ఘటన జరిగినా ముఖ్యమంత్రి ఘటనా స్థలాన్ని సందర్శించకపోవడం, సమీక్ష నిర్వహించకపోవడంపై విమర్శలు చేశారు.

# ముందుగానే వచ్చేస్తున్న నైరుతి రుతుపవనాలు...
## నాలుగు రోజుల్లో కేరళలోకి ఎంట్రీ

ఢిల్లీ: దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లని కబురు అందించింది. మరో నాలుగైదు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వార్తతో ఉపశమనం లభించనుంది. భారత వాతావరణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం శ్రీలంక, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి చురుగ్గా కదులుతూ, రాబోయే నాలుగు లేదా ఐదు రోజుల్లో కేరళ రాష్ట్రంలో ప్రవేశించేందుకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ అధికారులు తెలిపారు. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళను తాకే రుతుపవనాలు, ఈ ఏడాది మే నెలాఖరులోనే పలకరించనున్నాయి. రుతుపవనాల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఇవి జులై 8వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ ఏడాది రుతుపవనాల ఆగమనం ముందుగానే ఉండటంతో, వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలకరి వర్షాలు సరైన సమయంలో కురిస్తే పంటలకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిజాన్ని నిర్భయంగా చెప్పడం
# ప్రకాశం పంతులు నైజం

మొదటి పేజి తరువాయి

ప్రకాశం పంతులు సేవలను, ఆశయాలను ఈ సందర్భంగా లోకేశ్ స్మరించుకున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి విశేషమైన బాటలు వేశారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకాశం పంతులు నిరంతరం శ్రమించారని కొనియాడారు. సమాజంలో జరిగే అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించడం, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడం టంగుటూరి ప్రకాశం పంతులు గారి సహజ లక్షణాలని లోకేశ్ కీర్తించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ ఆయన అత్యంత కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రకాశం పంతులు గారి జీవితం, ఆయన ఆచరించిన విలువలు నేటి యువతరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆయన నిర్దేశించిన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రోహింగ్యాల వలసలతో పెను ముప్పు

మొదటి పేజి తరువాయి

"మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు వారికి సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది. దీనిపై లోతైన విచారణ జరగాలి. రోహింగ్యాలు మన పౌరులుగా మారి, మన అవకాశాలను ఎలా కొల్లగొడుతున్నారనే దానిపై ప్రజల్లో చైతన్యం రావాలి," అని ఆయన అన్నారు. ఈ వలసల వల్ల కేవలం నిరుద్యోగమే కాకుండా, అంతర్గత భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోహింగ్యాలు స్థానికులుగా మారడానికి సహకరిస్తున్న యంత్రాంగంపై కఠిన నిఘా ఉంచాలని, అంతర్గత భద్రత విషయంలో మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా తాను పోలీసు ఉన్నతాధికారులకు లేఖ కూడా రాసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.




## వాళ్ల కంటే మిన్నగా పోలీసులు
## అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్

దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను" అని పవన్ వివరించారు. ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. "గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకుండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన హితవు పలికారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.




# నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

క్షేత్రస్థాయి పరిశీలన.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. యూనిట్ కేటగిరీలవారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.1-2 లక్షలు, రూ.2-4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.2-4 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. దాదాపు 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.

అనర్హులకు అడ్డుకట్ట..

దరఖాస్తుదారుల్లో అనర్హులను తొలగించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఒకసారి సంక్షేమ కార్పొరేషన్ పరిధిలో లబ్ధి పొందినవారు ఐదేళ్లపాటు మరోసారి రుణం పొందేందుకు అనర్హులవుతారు. సంక్షేమ కార్పొరేషన్ల వద్ద ఉన్న డేటాబేస్‌తో దరఖాస్తులను పరిశీలించి అనర్హులను తొలగిస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ డేటాబేస్‌తో పరిశీలించి, సరైన ఖాతాలు ఇచ్చారా.. లేదా.. పరిశీలిస్తున్నారు. మండలాలు, జిల్లాలు, మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల జనాభా ఆధారంగా యూనిట్ల ఖరారుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కుటుంబానికి ఒక్కరికే స్వయంఉపాధి పథకం మంజూరు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

## ఇండియాలో పెరుగుతున్న కరోనా
# జేఎన్.1 కేసులు... వ్యాధి లక్షణాలు ఇవే!

ఢిల్లీ: దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ స్వల్పంగా పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. మే 19 నాటికి దేశవ్యాప్తంగా 257 యాక్టివ్ కొవిడ్ కేసులు నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు, వ్యాధి వ్యాప్తి తీరుతెన్నులపై నిశితంగా దృష్టి సారించారు. ఇప్పటికే హాంకాంగ్, సింగపూర్ వంటి దేశాల్లో కొవిడ్ కేసులు పెరుగుతుండటం గమనార్హం. ప్రస్తుతం మన దేశంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అయితే, హాంకాంగ్, సింగపూర్‌లలో కొవిడ్ విజృంభణకు ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 అనే కరోనా వేరియంట్లు కారణమని నిపుణులు తేల్చారు. ఈ రెండు వేరియంట్లు కూడా జేఎన్.1 అనే మరో కొత్త వేరియంట్ నుంచి ఉద్భవించినవే కావడం గమనార్హం.

జేఎన్.1 వేరియంట్ అంటే ఏమిటి?

ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి జేఎన్.1 వేరియంట్ పుట్టుకొచ్చింది. దీన్ని తొలిసారిగా 2023 ఆగస్టు నెలలో గుర్తించారు. గతంలో వచ్చిన వేరియంట్లతో పోలిస్తే, ఒకటి, రెండు అదనపు జన్యు ఉత్పరివర్తనాల (మ్యూటేషన్లు) కారణంగా ఈ వేరియంట్‌కు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల, ఇది శరీరంలోని రోగనిరోధక శక్తిని సులభంగా ఛేదించి ఇన్ఫెక్షన్ కలుగజేస్తుంది. "బీఏ.2.86 వేరియంట్‌తో పోల్చినప్పుడు జేఎన్.1లో ఒక మ్యూటేషన్ అదనంగా ఉంది. ఈ మార్పు, వేరియంట్‌లోని స్పైక్ ప్రొటీన్‌లలో స్వల్ప మార్పులకు కారణమవుతుంది. ఫలితంగా ఇది రోగనిరోధక శక్తి కంచెను దాటుకుని ఇన్ఫెక్ట్ చేయగలుగుతోంది" అని యేల్ యూనివర్సిటీ పరిశోధకులు వివరించారు.

జేఎన్.1 వేరియంట్ సోకిన వారికి ఉండే లక్షణాలు:

జేఎన్.1 వేరియంట్ సోకిన వారిలో సాధారణంగా పొడి దగ్గు, రుచి కోల్పోవడం, తలనొప్పి, ముక్కు దిబ్బడ, తీవ్రమైన అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, ఈ వేరియంట్ బారిన పడిన కొందరిలో డయేరియా (విరేచనాలు) కూడా ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, ప్రస్తుతం భారత్‌లో పరిస్థితి నిలకడగానే ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిన్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) నేతృత్వంలో కొవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు ఉన్నతస్థాయి అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం, నమోదవుతున్న కేసుల్లో వ్యాధి లక్షణాలు చాలా వరకు ఓ మోస్తరుగానే ఉన్నాయని, బాధితులు ఆసుపత్రిలో చేరాల్సినంత తీవ్రత లేదని విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# తిరుమల లో యాంటీ డ్రోన్ టెక్నాలజీ

తిరుపతి: టీటీడీ పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. స్విమ్స్ ఆస్పత్రిలో ఖాళీలను భర్తీ చేయటంతో పాటుగా టీటీడీ ఉద్యోగుల పదోన్నతుల పైనా చర్చ చేసారు. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్థుల బదిలీలు.. వీఆర్ఎస్ దిశగా కసరత్తు చేయాలని డిసైడ్ అయ్యారు. ఒంటిమిట్ట ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభించనున్నారు. ఇక, తిరుమల లో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వినియోగించాలని డిసైడ్ అయ్యారు. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో శ్యామల రావు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్నిఅటవీశాఖ ద్వారా 68.14 శాతం నుండి 80 శాతానికి పెంచేందుకు నిర్ణయించారు. ప్రభుత్వ ఆమోదం వచ్చాక దశలవారీగా 2025-26 సంవత్సరంలో రూ.1.74కోట్లు, 2026-27 సంవత్సరంలో రూ.1.13కోట్లు, 2027 -28 సంవత్సరానికి రూ.1.13కోట్లు ప్రభుత్వ అటవీశాఖకు విడుదల చేసేందుకు బోర్డు నిర్ణయం తీసుకుంది. ?తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వర స్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వర స్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారు చేసేందుకు ఆర్కిటెక్ట్ ల నుండి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయించారు. తిరుమలలోని విశ్రాంత భవనాల పేర్లు మార్పులో మిగిలిన ఇద్దరు దాతలు స్పందించలేదు. దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టీటీడీనే మార్పు చేయాలని నిర్ణయం. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఈవో వెల్ల డించారు. ?తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశంపై ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ?ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను భక్తులు విశేష సంఖ్యలో సందర్శిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. ?రాయలసీమకే తలమానికంగా ఉంటూ ఎందరో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి ఆర్థిక సహాయంగా ఏడాదికి ఇప్పుడు అందిస్తున్న రూ.60కోట్లతో పాటు అదనంగా మరో రూ.71 కోట్లు అందించేందుకు ఆమోదం తెలిపారు. స్విమ్స్ మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందకు ప్రస్తుతం ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సు లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టేందుకు నిర్ణయం. అదేవిధంగా 85శాతం నిర్మాణా లు పూర్తి చేసుకున్న భవంతులను (ఆంకాలజీ మరియు పద్మావతి చిన్ని పిల్లల ఆసుపత్రిలతో కలిపి) త్వరలోనే మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొ చ్చేలా నిర్ణయం. శ్రీవారి వైద్య సేవను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకు న్నారు. ?టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం తెలిపారు. ?తిరుమల ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని నిర్ణయించారు. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఆధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ?ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అమరావతి ఆలయం అభివృద్ధి కోసం ర చేయాలని నిర్ణయం. ఇందుకు రూ.10 కోట్లు కేటాయింపుకు ఆమోదించారు. ?శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవల్ చిత్ర బృందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు!

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ జూన్ 5వ తేదీన విచారణకు హాజరు కావాలని కమిషన్ తన నోటీసులో స్పష్టం చేసింది. అలాగే, కేసీఆర్ ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు జూన్ 6వ తేదీన, ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ జూన్ 9వ తేదీన విచారణకు హాజరు కావాలని కమిషన్ పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కూడా విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటి పారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరానికి తగిన విధంగా కమిషన్ గడువును ఏడుమార్లు పొడిగించింది.

# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

మొదటి పేజి తరువాయి

వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు ఆ విధంగానే ఉన్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం, వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని విమర్శించారు. "మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిస్తాం. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతాం. దేశం విడిచి పారిపోయినా రప్పిస్తాం" అని జగన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. రేపు కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అన్యాయాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి తప్పదని పునరుద్ఘాటించారు.

# ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. జూన్ 12 తర్వాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుతున్న రేషన్, దీపం, ఏపీఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు నిన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఎంవో కార్యదర్శులతో సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని, అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సీఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని, అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సీఎం అన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని సీఎం అన్నారు. లబ్ధిదారులు తమకు కావలసినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు, అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుందన్నారు. రేషన్ సరుకుల పంపిణీపై అభిప్రాయాలు పరిశీలిస్తే, "మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా?" అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యత ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారన్నారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా అనే అంశంలో 62 శాతం మంది లేదని, పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని చెప్పారన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించిన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని, ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం ఆదేశించారు. బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందని దీన్ని సరిచేసుకోవాలని సీఎం సూచించారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు . ఇక పంచాయతీ సేవల విషయానికి వచ్చేసరికి, ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారని, గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి, కంపోస్ట్ తయారీ చేపడతామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవల్లో డాటా అనలిటిక్స్ కీలకమని సీఎం అన్నారు. డాటా ఆధారంగా ఆయా ప్రభుత్వ శాఖలు తమ పనితీరును క్షేత్ర స్థాయి నుంచి పరిశీలించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను సమర్థవంతంగా విశ్లేషిస్తే ప్రభుత్వ సేవల్లో అనూహ్య మార్పులు తేవచ్చన్నారు. ఒక ప్రభుత్వ పథకం లేదా కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని దానికి అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. ప్రతి శాఖలో ఉన్నతాధికారులు ఆయా శాఖలపై వచ్చే డాటాపై అనలిటిక్స్ ద్వారా సేవలను మెరుగుపరచాలని సీఎం సూచించారు. ఇదంతా బాగానే ఉన్నా జూన్ 12 నుంచి ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు సీఎం ప్రకటించడంతో అధికారుల గుండెల్లో ఇప్పటి నుంచే గుబులు రేగుతోందని అంటున్నారు. ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటనలకు వచ్చిన సమయంలో ప్రజలు నేరుగా అధికారులపై ఫిర్యాదు చేసే అవకాశాలు ఉండటంతో వారిలో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

## మణికొండలో దోమల బెడదనుండి కాపాడండి మహాప్రభో



(నేటి శుభోదయ): మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున అల్కాపూర్ టౌన్షిప్ స్వామి వివేకానంద పార్క్ దగ్గర నుండి మొదలు పెట్టి పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది.



ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అనేక సమస్యలను లేవనెత్తారు. 1. ముఖ్యంగా దోమల బెడద వల్ల ఇంట్లో, బయట ఉండలేక పోతున్నామని పరిష్కారంగా ఫోగ్గింగ్ చేయమంటే కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్ళబుచ్చుతున్నారని, పందెం వాగు మురికి నీరు నెకణంపూర్ చెరువులో చేరకుండా ఎస్.టి.పి.ని ఏర్పాటు చేసి నేరుగా మూసిలొ కలుపుతే దోమల బెడద నివారణ కొంతమేర అవుతుందని అభిప్రాయం తెలియ జేసినారు. 2. అల్కాపూర్ లో జనాభా పెరుగుదలకు సరిపడ అపార్ట్మెంట్లు వెలిసినవి కానీ అందుకు తగ్గట్టు



గతంలో వేసిన చిన్న లైన్ డ్రైనేజ్ సరిపోవడం లేదని పరిష్కారంగా డ్రైనేజ్ పెద్దలైన్ వేయాలని విన్నవించుకోవడం జరిగినది. 3. ఆస్తి పన్ను పెంపుదల గురించి అధికారుల నుండి స్పందన విఫలమైనందున మునిసిపల్ చట్టంలో గల విషయమై ప్రజలకు వివరించడం జరుగుతున్నది. 4. గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలు దాదాపు కనుమరుగైనావనీ కావున వర్షాలు కురిసే ముందే ప్రతీ రోడ్డు ప్రక్కన గల చెత్తా చెదారంను పరిశుభ్ర పరచి రహదారి కూడలిలో ఇంకుడు గుంతలు కట్టాలనీ పర్యవసానంగా భూగర్భ జలాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్త పరచారు. 5. మంచినీటి సరఫరా కొంత మందికి గంట సమయం మరికొంత మందికి అరగంట వస్తున్న విషయమై జలమండలి అధికారులకు వెంటనే తెలియ చేయడం అందుకు స్పందించి అందరికీ సక్రమముగా సరఫరా చేస్తామని అధికారులు తెలియ జేసినారు. 6. అల్కాపూర్ నుండి వెళ్ళే 100 ఫీట్ల రోడ్డును పుప్పాలగూడలో అడ్డుకున్న దరిమిలా ట్రాఫిక్ సమస్య తీవ్రముగా ఉన్నదని అందుకు ప్రస్తుతమున్న అడ్డంకిని తొలగించి బి.ఆర్.సీ వరకు రోడ్డును కొనసాగించాలనీ డిమాండ్ చేస్తున్నారు. 7. అందుకు గాను స్థానిక మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, యాలాల కిరణ్ రాజేంద్రప్రసాద్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సుమ నళిని, చెరుకూరి బాలాజీ, ఆరిఫ్ మహమ్మద్, రమణమూర్తి, మహేందర్ మొదలగు వారు వారికి పూర్తి మద్దతును ప్రకటించడ మయినది.

## పారిశుద్ధ్య పనులపట్ల నిర్లక్ష్యం హహిస్తే ఉపేక్షించాను

### కమీషనర్ బి.శరత్ చంద్ర.




బండ్లగూడ జాగీర్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ కాలనీ, 6వ డివిజన్ లోని వ్యాలీ వివ్ లో డోర్ టు డోర్ చెత్త సేకరణ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మరియు బండ్లగూడ నుండి కిస్మత్ పూర్ వెళ్లే ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులు పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ బి శరత్చంద్ర మాట్లాడుతూ.... ఎండాకాలం ముగిసే నేపథ్యంలో తిరిగి వచ్చేది వర్షాకాలం అని వర్షాలలో ప్రజలు ప్రయాణికులు వాహనదారులు ఎలాంటి ప్రమాదాల గురి కాకుండా ఉండేందుకు కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వార్డులో డివిజన్లలో శిథిలావస్థలో చేరుకున్న డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.




వరద నీటి కారణంగా ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత శానిటేషన్ విభాగం పై ఉందని శరత్ చంద్ర గుర్తు చేశారు. విధ్యనిర్వహణలో శానిటేషన్ సిబ్బంది సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని తమ దృష్టికి తీసుకొస్తే అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు కనిపించిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.ఇట్టి కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, రాము పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు టికెట్ల ధరలు అలాగే, విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి. నర్ర గిరి డిమాండ్



శంషాబాద్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా సామాన్యుడు మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జీలు బస్చార్జీలు పెంచి వారి నడ్డి విరుస్తుందని శంషాబాద్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నర్ర గిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన నా మీడియాతో మాట్లాడుతూ.... ఎన్నికల ముందు అనేక గ్యారెంటీలను ప్రజలందరికీ తప్పుక అందిస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల్ని అడుగడుగునా దగా చేస్తుందని ఆయన గుర్తు చేశారు ఒకవైపు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితం అంటూనే పురుషులకు టికెట్లు రేట్లు పెంచి ఇబ్బందులకు గురిచేయడం సరికాదు అన్నారు. దీనికి తోడు తాజాగా హోళ్ళ ప్రభుత్వం తీసుకున్న కరెంటు చార్జీలను పెంచడం ద్వారా పేద మధ్యతరగతి సామాన్యులు విలవిల్లాడిపోతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించిన రేవంత్ ప్రభుత్వం వెంటనే ఆ మాటను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెలకి 200 యూనిట్లు లోపు విద్యుత్ ను వినియోగించే వారు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎండాకాలంలో నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఎండ తీవ్రతను తట్టుకోలేక విద్యుత్ వినియోగం చేయడంతో 20 యూనిట్లు దాటి అధికంగానే రీడింగ్ నమోదు అవుతున్నాయని గచ్చంతరం లేని పరిస్థితుల్లో విద్యుత్ బకాయిలు చెల్లిస్తున్న వినియోగదారులకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయం గుదిబండగా మారిందని గిరి తన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా త్వరలో పునరాలోచన చేసి పెంచిన విద్యుత్తు ఆర్టీసీ టికెట్లు చార్జీలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఐఐటియుసి పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు లేకుంటే సమ్మెకు వెళ్లి పోరాటాలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలపై అసెంబ్లీ లో ప్రస్తావించాలి

### బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్



గుడివాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ ఆదేశానుసారం మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ లను మంగళవారం వారి స్వగృహాలలో కలిసి తమ వాణిని శాసనసభలో వినిపించాలని కోరుతూ గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు సారథ్యంలో బిహెచ్ఎంపిఏ ఏపీ నాయకులు వినతి పత్రాలు ఇచ్చారు. ప్రజలకు తమ అవసరాన్ని గుర్తించి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. సావధానంగా సమస్యలు విన్న



ముగ్గురు ఎమ్మెల్యేలు ఆర్ఎంపీ, పి.ఎం.పి అనబడే గ్రామీణ వైద్యుల అవసరం ఎంతైనా ఉందని అది తమ



కెరుకని తప్పక సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ ఏపీ (బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఏపీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరి ఉమాశంకర్, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగ చంద్రశేఖర్ (నాని), గుడివాడ ఏరియా అధ్యక్షులు పంగ ఎర్రన్నాయుడు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కైకలూరు అధ్యక్షులు గెద్దాడ సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఏఐటియుసి పోరాటం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు. 26 కార్మిక చట్టాల పునరుద్ధరణకై ఏఐటియుసి పోరాటం.

శంషాబాద్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయకుంటే కేంద్ర ప్రభుత్వం కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హేచ్చరించారు. పార్టీ పిలుపులో భాగంగా మే 20న నిర్వహించనున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు ఏఐపియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు మే 20న నిర్వహించాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా పడిన నేపథ్యంలో ఈరోజు శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ మండలం ఏఐటీయూసీ అధ్యక్షుడు నర్రగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు



హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు... పహాల్గం ఉగ్రవాదుల దాడి ఘటన నేపథ్యంలో పాకిస్తాన్ తో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా జాతీయ సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని పర్వతాలు తెలిపారు. ఈరోజు నుండి జూలై 9 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు 26 కార్మిక చట్టాల పునరుద్ధరణకై కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని పదేపదే అధికారులకు చెప్పిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు గోరంగా విఫలం అవుతున్నారని ఆయన విమర్శించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఇతర అసంఘటిత రంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి,గ్రామపంచాయతీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యుడు నర్రగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాబురావ, మహాదేవ్, నరేష్, శ్రీను, రమేష్, భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలే

### ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి కూడా టీడీపీ పెద్దపీట వేస్తుంది.

### మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్

### మైలవరంలో మిన్నంటిన మినీ మహానాడు వేడుకలు.

మైలవరం, మే 20 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలేరని, దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి కూడా టీడీపీ పెద్దపీట వేస్తుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో మినీ మహానాడు వేడుకలు మంగళవారం మిన్నంటాయి. మైలవరం పట్టణం పసుపుమయమైంది.






ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు టీడీపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు. మైలవరం ప్రధాన సెంటర్లో ముందుగా అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతించారు. అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమం ప్రారంభించారు. తొలుత మృతి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెహల్ గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతిచెందిన వారికి, యుద్ధంలో అమరులైన సైనిక వీరుల సేవలు స్మృతిస్తూ, మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుజాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు, పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే ధృఢ సంకల్పంతో టీడీపీని స్థాపించారన్నారు. టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో తన తండ్రి మాజీ హెూంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు కూడా ఒకరని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది పాలకులు తెలుగుదేశం పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలకు పునాదివేసింది అన్న ఎన్టీఆర్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. తనకు ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేవన్నారు.




గ్రామాల్లో ఆధిపత్యపరును విడనాడాలన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించనన్నారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో పనిచేయాలన్నారు. అందరూ ఒకే తాటిపై ఉంటూ ఐకమత్యంతో పార్టీ పునః నిర్మాణం కోసం బాధ్యతాయుతంగా పనిచేద్దామన్నారు. ప్రజా సేవలో పునరంకితం అవుదామన్నారు. 2024 ఎన్నికల్లో 164 సీట్లతో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఆలోచిస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలా అనే ఆలోచనతోనే పరిపాలన కొనసాగించాడన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన మద్యం కుంభకోణమే ఇందుకు ప్రధాన నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఇసుక, మద్యం పాలసీ దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. జె బ్రాండ్ మద్యంతో నాసిరకం మద్యాన్ని అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. సిట్ విచారణలో మద్యం కుంభకోణం వాస్తవాలు వెలుగుచూస్తున్నాయని ఇది రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలిసిన నగ్నసత్యం అన్నారు. దీనికి కూడా జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగ పులుపుతున్నారని విమర్శించారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి జగన్ విధ్వంసం ఆరంభమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అక్రమాలను ఎటువంటి పరిస్థితుల్లో సహించదన్నారు. నీతి, నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారా లోకేష్ తాత ఎన్టీఆర్ , తండ్రి సీఎం చంద్రబాబు నాయుడు లక్షణాలను పుణికి పుచ్చుకొని అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 2029లో కూడా పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కృషి చేయాలన్నారు. త్వరలో నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్నారు. మహిళలకు కూడా 33% రిజర్వేషన్లు సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేస్తారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఇదే జైత్రయాత్రను స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొనసాగిద్దామన్నారు. గత ఏడాది బుడమేరుకు సంభవించిన ఆకస్మిక వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలోని బుడమేరు, కోతుల వాగు, పులి వాగు చెరువులకు చాలా చోట్ల గండ్లు పడ్డాయన్నారు. దీనికి సంబంధించి మరమ్మతులకు రూ.43 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు గారికి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను స్వయంగా అందజేశానని, ఏపీ అసెంబ్లీలో కూడా ఈ సమస్యపై ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి సంబంధించి అత్యవసర ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నిధులు మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాలు కూడా కురుస్తున్న దృష్ట్యా రానున్న అతి కొద్ది రోజుల్లోనే గండ్లు పూడ్చివేతకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఎక్కడ ఏ రాష్ట్రం లో లేని విధంగా 130 కోట్ల రూపాయలతో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం కోసం



సీఎం సహాయనిధి కూడా వెంటనే మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మన ఏకైక రాజధాని అమరావతి అని మరోసారి నిరూపించిన నాయకుడు సీఎం చంద్రబాబే అన్నారు. అమరావతిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాయకులు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. ఉమ్మడి ఏపీని కూడా సీఎం చంద్రబాబు అప్పట్లో ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు కల్పన, పరిశ్రమల ఏర్పాటుతో మన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మైలవరం నియోజకవర్గం లో ముందంజలో ఉంచుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీసీ సేన కమిటీలు

### కేశంపేట మండలం లింగ దాన గ్రామంలో బీసీ సేన కమిటీ ఎన్నిక



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప కేశంపేట మండల అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో లింగ దాన గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్ అసెంబ్లీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ అసెంబ్లీ బీసీ సేన కోశాధికారి చందూలాల్ జమాల్పూర్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ షాద్నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ సీనియర్ నాయకులు కృష్ణయ్య , అధ్యక్షురాలు వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు


NATIONAL BC SENA
జాతీయ బి.సి. సేన
Development
Self Respect
Political Power
(Regd.No.: 1183/2016)
Vill. Naredlaguda, Mndl. Shabad, R.R. Dist., T.G.
Ph: 9640519943
Barka Krishna
President
National BC Sena
Ref:
Date :

స్రవంతి షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలని ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్క బీసీని కాపాడతామని బీసీల ఎన్ని సంవత్సరాలైనా వెనుకబాటతనంతో ఉన్నాము కాబట్టి ప్రతి ఒక్కరు ఇకనైనా మేలుకోండి ప్రతి గ్రామ గ్రామాన పట్టణాలలో బీసీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడ వెళ్లిన ,బీసీ సేన సభ్యులకు గ్రామాల పట్టణాలు స్పందించి సహకరిస్తున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ వెళ్లిన ఇంత మంచి గుర్తింపు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బిసి సేన లింగదాన అధ్యక్షులు గొడుగు రాజశేఖర్,గండికోటి మహేష్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్ గొడుగు రమేష్ కానుగు మహేష్ భరత్ బాలకృష్ణ నవీన్ సాయి గుమ్మడయ్య హరికృష్ణ చారి వడ్ల సాయి రామకృష్ణ సాయిబాబా రాజు ఆనంద్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## లేబర్ కోడ్లు రద్దు చేసేదాకా పోరాటం ఆగదు సిఐటియు

### గుంగల్ క్రీడా వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని కార్మికులు




ఇబ్రహీంపట్నం మే 20 (నేటి శుభోదయ): యాచారం మండల కేంద్రంలో మరియు గున్గల్ క్రీడ వ్యవసాయ పరిశోధన కేంద్రం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నిరసన చేయడం జరిగింది లేబర్ కోడ్ లు రద్దు చేసేదాకా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు బడా పెట్టుబడి దారులు కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల కార్మిక వర్గ సంపదని రాయితీల రూపంలో రద్దు చేయడం,కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా వారి హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడం ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకుందని విమర్శించారు ఒకవైపు దేశంలో నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ మరోవైపు నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఈరోజు జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేసామని అన్నారు లేబర్ కోడ్ లను రద్దు చేసి 8 గంటల పని దినాలు అమలు చేయాలని కనీస వేతనాల అమలుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర కార్మిక వర్గ డిమాండ్లతో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మికులు వారికి అండగా కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అండాలు బోడ కృష్ణ రాములు కార్మికులు సలోమి వినోద విమల అంజమ్మ, నాగమణి శోభ సరిత శేఖర్ మల్లేష్ సుజాత, లక్ష్మమ్మ ,పోశయ్య, సాలయ్య, యాదయ్య శివుడు శ్రీకాంత్ రాములు రవి శివకుమార్ తిరుమలమ్మ ,యాదమ్మ యశోద విజయ రాణి లక్ష్మమ్మ, సుజాత, నర్సమ్మ, పోచమ్మ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కొకన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి నరేందర్ రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలో అహర్నిశలు పనిచేస్తూ ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నీకు మరొక్కసారి అని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్, అత్తాపురం మహేందర్ రెడ్డి,కుడుముల బాల్ రాజ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం మంజూరు

### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



విజయవాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు మంగళవారం చెక్కుల రూపంలో అందజేశారు. రెడ్డిగూడెం మండలంలోని 11 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.7,94,361లు మంజూరయ్యాయి. చెక్కులతో పాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారికి అందజేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం గారికి, శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్ట (జీలుగ)భూసారం పెంచడంలో దిట్ట

### మండల వ్యవసాయ అధికారి అనూష



ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** ముత్తారం మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు 250 క్వింటాళ్ల జీలుగా విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చి రొట్ట భూసారం పెంచడంలో దిట్ట అని వారన్నారు.జీలుగ విత్తనాలు కిలోకు మొత్తం ధర రూ. 142.50 కాగా ప్రభుత్వ రాయితీ 50% పోను,రైతు వాట రూ. 71.25 ఉంటుంది.30 కిలోల బస్తా ధర రూ.2137.50.30 కిలోల బస్తా ఎకరానికి 12 కిలోల చొప్పున రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. వరి పంట మిరప పంట వేసే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రొట్ట విత్తనాలు తోలకరిలో దుక్కి దున్ని చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నుకొన్నచో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడులు పెరుగుతాయని అనూష తెలిపారు.జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ లతో వ్యవసాయ విస్తరణ అధికారినీ సంప్రదించాలని తెలిపారు.

### మన ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణంగా, శ్రీ పాపిశెట్టి కార్తీక్ తండ్రి శ్రీనివాస్ గుప్తా గారి కుమారుడు, ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో రంగారెడ్డి జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించడం అభినందనీయమైన విషయం



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే20 (నేటి శుభోదయ): ఈ శుభసందర్భంగా, మన ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘము సంఘం తరపున కార్తీక్ కు రూ. 21,000/- ప్రోత్సాహకంగా అందించబడము జరిగింది అలాగే కొందరు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కూడా విరాళామురూ.51 ,000/- టోటల్ గా 71,000/- అతనికి సంస్థ చేర్మెన్ సోమ శ్రీనివాస్ గుప్తా అందించడం జరిగింది. ఈ కార్యక్రమ ములో గణేష్ నగర్ గవర్నమెంట్ స్కూల్ టీచర్ నవారు మాణిక్యం రెడ్డి మరియు సంఘము వ్యవస్థాపకులు. రంగా ప్రభాకర్ గుప్తా, సంస్థ వైస్ చైర్మన్ సరాబుఅనంతం గుప్తా, కల్యాణమండపం అధ్యక్షులు సిరంగి బుచ్చయ్య గుప్తా, సంస్థ కోశాధికారి కొండా క్రిష్ణయ్యా గుప్తా, డైరెక్టర్ ఓరుగంటి మల్లేష్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి యన్మన్గండ్ల విజయ్ కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వనమాల సురేష్ గుప్త, సోమ అశోక్ గుప్తా, సోమ సందీపు గుప్తా, ఉప్పల శివ గుప్తా, పూరి శ్రీనివాస్ గుప్తా, సూరిశెట్టి కృష్ణ గుప్తా, గుడిపల్లి రవికుమార్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు. వలకొండ విజయ్ కుమార్ సూరి శెట్టి చంద్రశేఖర్ మరియు ఆకుతోట రవికుమార్ కూడా పాల్గొన్నారు.

## పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలు

### ప్రజల కు దగ్గరవుతున్న పెద్దపల్లి ఎంఎంఎస్ ఆస్పత్రి




( నేటి శుభోదయ) ముత్తారం మండల ప్రతినిధి:20: పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలందిస్తున్న ఎంఎంఎస్ ఆసుపత్రి. పెద్దపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు వరంగా మారిన ఎం.ఎం.ఎస్ ఆస్పత్రి. మాకు ఈ హాస్పిటల్ అందుబాటులో ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నా మని, కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తూ అతి తక్కువ ఫీజులకే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారని ఆసుపత్రికి వచ్చిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అత్యవసరమైతే తప్ప అడ్మిట్ చేసుకోవడం లేదని చెప్పారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మొయిన్ పాషా మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సొంత జిల్లా పెద్దపల్లిలో ఎంఎంఎస్ ఆస్పత్రి స్థాపించామని అత్యాధునిక వైద్య పరికరాలతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు.

## కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




గుడివాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం గుడివాడ మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు కార్మికులు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, ఏఐటీయూసీ కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు, మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ, ఎం . సైదులు

### సంఘం బలోపేతానికి కృషి చేయాలి - యూనియన్

### టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక



శంషాబాద్ ప్రతినిధి.మే20 (నేటి శుభోదయ): జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం. సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు




మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్ , సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ , జాన్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ. గోపాల్ , ఇ. బుచ్చన్న , ఉపాధ్యక్షులుగా ఇ. ప్రభాకర్, పి. నర్సింహ యాదవ్ , పి. మాధవ చారి, కోశాధికారిగా ఎ . భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె. సతీష్ బాబు, పి. యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## నైపుణాభివృద్ధి శిక్షణతో ఉపాధికి బాటలు- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : (నేటి శుభోదయ) రామగిరి, సెంటినరీ కాలనీ -20 వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి నందు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం)ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అధ్యక్షత వహించి, సింగరేణి సంస్థ ద్వారా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ విభాగాల్లో ఉచితంగా ఇస్తున్న శిక్షణ గురించి తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిరుద్యోగ యువతీ యువకులలో వృత్తి నైపుణ్యత పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వివిధ ఏరియాలలో ఇలాంటి శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తుందన్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్




సెంటర్ ద్వారా సుమారు 38 కోర్సులలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడుతుందని, అలాంటి శిక్షణా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. శిక్షణ పొందే అభ్యర్థులు సర్టిఫికెట్ కోసమే కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణ పొంది నిజమైన నైపుణ్యాన్ని సాధించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని, త్వరలో రాష్ట్రంలో స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగులకు వివిధ విభాగాలలో ఉన్నటువంటి నైపుణ్యత ఆధారంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఒక కళాశాలగా అభివృద్ధి చేసి, ఇక్కడి నుండే నియామకాలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీ, హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘ నాయకులు కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.నరసింహులు, ఆర్.డి.ఓ. సురేష్, ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, వివిధ గనుల,విభాగాల అధిపతులు,అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు ు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణతరగతులు



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ మండల పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఆదేశాల ఆదేశమేరా అనుసారం భాగంగా ప్రోగ్రాం ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ అంశంపై రాజేంద్ర నగర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి - కోర్స్ డైరెక్టర్ శ్రీ శంకర్ రాథోడ్ గారి ఆధ్వర్యంలో ఈ డై ఈ



డి ఎఫ్ వైవరల్డ్ స్కూల్, అత్తాపూర్ నందు నిర్వహించ బడుతుంది... ఈ శిక్షణా కార్యక్రమంకు 135 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది.. ఇట్టి శిక్షణా కార్యక్రమంనకు ఆర్ జె డి హైదర బాద్ విజయలక్మి, సందర్శించి శిక్షణ తరగతుల నిర్వహణ, మరియు ఉపాధ్యాయుల హాజరు, వసతులను పరిశీలించారు... ఈ కార్యక్రమంలో డి ఆర్ పి పుష్పరాగం,ఎం ఆర్ పి లు మహేశ్వర్, అనిల్, సంతోషి, రోహిణి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## అన్నదానం భగవంతుడికి ప్రీతికరమైనది

### ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ లో అన్నదాతలకి 16 వ రోజు అన్నదానం

### మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ ఆధ్వర్యంలో

### రైతుల కోసం కొనసాగుతున్న అన్నదానం



ఆమనగల్లు(నేటి శుభోదయ): అన్నదాతలు పస్తులుండరాదనే సంకల్పంతో వారికి అన్నదానం చేస్తున్నామని మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహ పేర్కొన్నారు.మంగళవారం మార్కెట్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన 16 వ రోజు అన్నదానంలో భాగంగా రైతులకి అన్నం వడ్డిస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ,మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రైతులకి,రైతు కూలీలకు, హమాలీలకు,మున్సిపల్ పారిశ్రామిక మహిళలకు అన్నప్రసాధాన్ని వడ్డించారు.సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్లోకి రైతు సోదరులు పండించిన ధాన్య ఉత్పత్తులను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు అవస్థలు పడకూడదని అన్నదాతలకు అన్నం వసతి ఏర్పాటు చేశామని,మంగళవారంతో 16 రోజులుగా సొంత డబ్బులతో రైతులకి అన్నదానం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ,మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు జగన్,ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, మార్కెట్ కమిటి సిబ్బంది కిరణ్,రాములు,శరత్,వినోద్,మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్,గౌస్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తి గుల్జర్ హౌస్ అగ్నిప్రమాదంలో మృతిచేందిన మృతులంతా ఉప్పర్పల్లి వాస్తవ్యూలే

### మృత్తుల సంతాప సభ మంగళవారం ఎస్ ఎన్ సి కన్వెన్షన్ లో" నిర్వహించిన సంతాప సభ ఘనంగా నివాళులు.



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో ప్రమాదవశాత్తు జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా సంబవించిన ప్రమాదంలో మృతి చెందిన మృత్తులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పరపల్లి వాస్తవ్యులు ఒకే కుటుంబానికి చెందిన వారు మరణించడం చాలా బాధాకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలియజేస్తూ నియోజకవర్గం



పరిధిలోని "శివరాంపల్లిలోని ఎస్ ఎన్ సి కన్వెన్షన్ లో" నిర్వహించిన సంతాప సభ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గారితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్, తోకల శ్రీనివాస్ రెడ్డి వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించడం జరిగింది ఒకే కుటుంబానికి చెందిన వారందరూ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. యొక్క సంఘటన యావత్ సమాజాన్ని అందర్నీ కలిసి వేసిందని . దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే సమగ్రమైన విచారణ జరిపించి నిజ నిజాలు బయటపెట్టాలని ఇలాంటి సంఘటనలు మళ్ళ జరగకుండా పునారావృతం కాకుండా సమగ్రమైన ప్రాణాలికను ప్రభుత్వం సిద్ధం చేయాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 20, ( నేటి శుభోదయ): జూనియర్ ఎన్టీఆర్ కి అభిమానులే కవచకుండల అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ అన్నారు. మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ 42 వ పుట్టినరోజు సందర్భంగా టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాయి, మణిదీప్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డు నందు ఉన్న సరోజినీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ముందుగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నేటి నుండి భద్రాచలంలో టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్, కోశాధికారి అనిల్, జాయింట్ సెక్రటరీ అరవింద్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్ దుర్గాప్రసాద్, క్రివిజయ్,కొల్లవిజయ్పార్ధు,అభిరామ్, రాజు, శ్రీను, సంపత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు...

## 16వ విడత సామాజిక తనిఖీ ప్రజలకు దూరం

### ఓపెన్ గా పెట్టాల్సిన ఉపాధి హామీ తనిఖీ హాలుకే పరిమితం

### 2 నెలలుగా పెండింగ్ బిల్లులు పే స్లిప్పులు కూలీలకు అందడం లేదు



ఇబ్రహీంపట్నం మే 20 (నేటి శుభోదయ): యాచారం మండల కేంద్రంలో కూలీల సమస్యల గురించి ధర్నాకు దిగారు16వ,విడత సామాజిక తనిఖీ ఓపెన్ గా పెట్టకుండా హాల్లో పెట్టడం ఉపాధి కూలీల 2నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవడం పేస్లిప్పులు ఇతర కూలీల సమస్యలు పరిస్కరించాక పోవడన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నాలి అనంతరం పిడి కి మెమోరాండం 16 వ సామజిక తనిఖీ పబ్లిక్ ఇయరింగ్ ఓపెన్ గా కాకుండా మీటింగ్ హాల్లో పెట్టడం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న వారికి 2 నెలల నుండి డబ్బులు ఇవ్వకుండా షోషల్ అడిట్ ఎట్లా చేస్తారు అని పిడి ని నీలాదీస్తూ మీటింగ్ హాల్లో బైటయించి గంట పాటు నిరసన తెలియ జేయడం



జరిగింది ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కూలీలకు సకాలంలో డబ్బులు ఇవ్వక పోవడం వలన 12000 మంది పని చేసే వారు ప్రభుత్వ ఉపాధి హామీలో తెచ్చిన మార్పుల వలన 2000 మంది కూలీలు పని చేస్తున్నారు. వీరికి కూడా కనీసం పేస్లిప్పులు ఇవ్వడం లేదు గడ్డ పార మొనకు డబ్బులు ప్రయాణ చార్జీలు ఇవ్వలేదు మెడికల్ కిట్టు అందు బాటులో ఉండటం లేదు నీళ్ళు ఇవ్వడం వాటికీ డబ్బులు ఇవ్వడం లేదు పని ప్రదేశంలో నీడా కల్పించాలి కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. కూలీలందరికి అందాలి ఎనిమిది గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరు సీనియర్ మేటీలు పనిచేస్తున్నారు వారికి జీతాలు ఇవ్వడం లేదు వెంటనే జీతాలు ఇచ్చి ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రమోట్ చేయాలి ఫీల్డ్ అసిస్టెంట్లకు నెల నెల జీతం ఇచ్చి పెండింగ్ జీతాలు ఇవ్వాలి కూలీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కలకొండ జంగయ్య ఎం జంగయ్య బి ఇందిరమ్మ బి.సతనారి పి జంగయ్య పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 20( నేటి శుభోదయ): కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు నాయకులు గడ్డం స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల ఉద్యోగుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేస్తోందని, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల కార్మికులను ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం దాసోహం చేస్తోందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు ఎలక్ట్రికల్ నాయకులు కొలగాని రమేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును విద్యుత్ ఉద్యోగులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్ కుమార్, ఎస్ అజయ్ కుమార్, టీ ముత్తయ్య, అప్పారి రాము, డి రామకృష్ణ, చంద్ర లీల, వెంకటలక్ష్మి, జి రామరాజు, మురళీకృష్ణ,బండి ప్రసాద్, రవి, సీతారాములు, కొనసా రవి ఇంకా సిఐటియు అనుబంధ సంఘాల రంగాల నాయకులు పాల్గొన్నారు.

## చల్లంపల్లి,వంపుగూడ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ



కడ్తాల్(నేటి శుభోదయ): కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామ పంచాయతీ,వంపుగూడ గ్రామాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 ఇండ్లు రావడం జరిగింది.కడ్తాల్ మండలలోని చల్లంపల్లి,వంపుగూడ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 15 మంది ఎంపిక కావడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్లకు పోస్టింగ్ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ ఆధ్వర్యంలో జరగగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి,ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్,మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ పాల్గొని 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్,గార్లపాటి రమేష్,లింగం,మహేష్,కానం కృష్ణయ్య,మలే జంగయ్య గౌడ్,రాయికంటి సుధాకర్,అన్మాస్ పల్లి రవి ఉన్నారు.

## కొరీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### డైరెక్టర్ డాక్టర్ రావేల జయపాల్



నేటి శుభోదయ (దాసరి శ్రీనివాసులు కందుకూరు/నెల్లూరు) : కొరీడ్ సంస్థ పనిచేస్తున్న నిరుపేద గిరిజన గ్రామాలలోని వారికి జనరల్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు చెయ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది నాలుగు గ్రామాలలో ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది.కొరీడ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రావేల జయపాల్ మాట్లాడుతూ కొరీడ్ సంస్థ పనిచేస్తున్న గ్రామాలలోని వారికి నెలకు రెండుసార్లు చొప్పున వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమానికి కొరీడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ మరియు కొరీడ్ సిబ్బంది, నర్స్ లు పాల్గొనడం జరిగినది.




## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ గారు



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన దేశంలో యుద్ధ వాతావరణం ఉన్నందువల్ల దేశవ్యాప్త సారథిక సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు మానుకొని దేశవ్యాప్త సారథిక సమ్మె జూలై 9 కి వాయిదా వేసి ఈరోజు మే 20 దేశవ్యాప్తంగా నిరసన దినం పాటిద్దాం అని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా రాజేంద్రనగర్ మండలం సిఐటియు కాటేదాన్ ఆఫీసులో సభ నిర్వహించి అనంతరం సిఐటియు ఆఫీసు నుండి రామ్ చరణ్ ఆయిల్ మిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సభకు హాజరై ఆయన మాట్లాడుతూ. కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి




ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్న్ ఎంప్లాయిమెంట్ ఆపరేటింగ్ విధానాన్ని రద్దు చేయాలి సమాన పనికి సమాన వేతనం అమలు చేయట్లేదు వెంటనే అమలు చేయాలి నెలకు కనీస పింఛన్ 9000 అమలు చేయాలి అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి పెన్షన్తో సహా సామాజిక భద్రతలో భాగస్వామ్యం చేయాలి పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి ఎన్పీఆర్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలి బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అర్హతపై ఉన్న సీలింగ్ తొలగించాలి గ్రాడివిటీ మొత్తాన్ని పెంచాలి 45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసి యూనియన్ ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా చేయాలి పెరిగిన ధరలను నియత్రించాలి పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంటగ్యాస్పై సెంట్రల్ ఎక్సైజ్ పనులను తగ్గించాలి ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలి ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి ప్రైవేటీకరణను అరికట్టాలి నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ ఎన్ ఎం పి ను రద్దు చేయాలి బొగ్గు గనులతో సహా గనుల నుండి వచ్చే లాభాల్లో 50% వాటాను స్థానిక ప్రజలకు ముఖ్యంగా ఆదివాసీలు మరియు రైతులు అభివృద్ధి కోసం అందులో వచ్చేటువంటి ఆదాయాన్ని కేటాయించాలి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర సి-50% నిర్ధారించాలి విద్యుత్ సౌరన్న బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలి విద్యుత్ ప్రవేటికలను ఆపాలి ఫ్రీ పేరు స్మార్ట్ మీటర్లను పెట్టకూడదు దానివల్ల ఇబ్బంది అవుతూ ఉన్నారు ప్రజలు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించకుండా పరిశ్రమ యజమాని లేదా పని చేయించుకుంటున్న యజమానిగా వారు వివరిస్తున్నారు నూతన విద్య విధానా న్ని ఎన్పిపిని 2020 ను రద్దు చేయాలి కార్మికులందరికీ గృహ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో కేటాయించకుండా ప్రభుత్వ భూములను ప్రైవేటు కార్పరేచర్లకు అప్పచెప్తూ సంవత్సరల తరబడి లీజుకు ఇస్తున్నారు ప్రభుత్వాలు వాటిని ఉపసంహరించుకోవాలి వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందించి వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి అధిక సంపన్నుల పైన పన్ను విధించాలి విధించకుండా కోట్ల రూపాయలు వాళ్లకి కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్నది దుర్మార్గంగా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలి.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నదని అన్నారు గత 100 సంవత్సరాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసి దేశంలో అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని చూస్తుంది దీనివల్ల కార్మికులు తీవ్ర అన్యాయానికి గురి అయ్యి శ్రమ దోపిడికి గురి అవుతారు కాబట్టి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సంఘాలు ఎస్కేయం సూచిస్తుంది జూలై 9లోపు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అన్నారు 2025 -26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని అన్నారు ఉపాధి, నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని డిమాండ్ . ఈ కార్యక్రమంలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి పారిశ్రామిక కార్మికులు. వలస కార్మికులు. కాటేదాన్ ఇండస్ట్రీ శానిటేషన్ కార్మికులు. అమాలి కార్మికులు. ట్రాన్స్పోర్ట్ కార్మికులు. డంపింగ్ యార్డ్ కార్మికులు అందరూ కలిసి వందమందితో సభలోపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి పిసికే భాస్కర్. డంపింగ్ యార్డ్ యూనియన్ నాయకులు ప్రకాష్. కాటేదాన్ హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రవీణ్. శ్రీనివాస్. సచిన్. కాటేదాన్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబురావు. కాటేదాన్ ఇండస్ట్రీ వర్కర్స్ రాజు. జాంగిర్. కుల్దీప్ .శశికాంత్. లక్ష్మణ్. కిషోర్. శ్రీనివాస్ రెడ్డి. టి వెంకటేష్. శంకర్. లక్ష్మణ్ యాదవ్. ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు టి వెంకటేష్ గౌడ్. రహీంలి. తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు పుట్ట మధుకు లేదు

### ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు




ముత్తారం మండల ప్రతినిధి:నేటి శుభోదయ:మే-20: ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా మాట్లాడుతూ... పుట్ట మధు నీకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది దుదిల్ల కుటుంబం అది మర్చిపోయి మతిభ్రమించి మాట్లాడుతున్నావ్,ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు, దళితుల గురించి నువ్వు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచినట్టే ఉంటుంది. నీవు అధికారంలో ఉండంగా ఎంతమంది దళితులపై దాడులు జరిగినాయో అప్పుడే మర్చిపోయావా,అధికారం కోల్పోయిన తర్వాత జనాలు నిన్ను మర్చిపోయిన సందర్భంలో నీవు మతిభ్రమించి మాట్లాడుతూ నేను కనీసం సోషల్ మీడియాలో నైనా ఉండాలి లేకపోతే నన్ను జనాలు మర్చిపోతారని భయంతోనే దుదిల్ల కుటుంబం పై అసత్య ఆరోపణలు చేస్తున్నావ్.ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీమతి శైలజ రామయ్య గారు గత ప్రభుత్వంలోపది సంవత్సరాలు ఎంత నిబద్ధతతో పనిచేశారు,ఎలాంటి చిన్న ఆరోపణ లేకుండా మహోన్నతమైన వ్యక్తిపై ఆరోపణ చేయడం నీ అవివేకం. వారిని విమరించే స్థాయి కూడా నీది కాదు. మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రజల్లో కనుమరుగైతనని భయంతోనే మాట్లాడుతున్నావు. అలాగే మా నాయకులు శ్రీనుబాబు పై కూడా విమర్శ చేస్తున్నావ్ శ్రీను బాబు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి హాస్పటల్ గాని ఇంకా ఏ అవసరాలు పడినా ఫోను చేసిన వెంటనే పనులు చేస్తున్నటువంటి మహా నాయకులు వారు కూడా ప్రజల్లో మమేకమైతున్నారని గమనించి దుదిల్ల కుటుంబం ప్రజా సేవకు అంకితమవుతున్నారు అని తట్టుకోలేక మతిభ్రమించిన వ్యక్తిలాగా మాట్లాడుతున్న పుట్ట మధు,ఇంకొకసారి దుదిల్ల కుటుంబం పై ఎలాంటి ఆరోపణ చేసిన తీవ్ర పరిమాణాలు ఉంటాయని ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య ,ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి,మాజీ సర్పంచులు రజిత రఫీ,రాపల్లి రామన్న, సంపత్ రావు,తాటిపాముల శంకర్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్,మల్యాలరాజయ్య, శేఖర్,తోడేటి శశికుమార్, నెత్తెట్ల కిరణ్ , బత్తుల సది,యూత్ కాంగ్రెస్ నాయకులులక్కం ప్రభాకర్ అనుముప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి...

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి

### రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు

### విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం,(**నేటి శుభోదయ**): జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.





# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

## నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### భూక్యా వీరభద్రం డిమాండ్




రాథోడ్.... **(నేటి శుభోదయ):** ఏన్కూర్ మే 20 :- దేశవ్యాపిత పిలుపులో భాగంగా ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏన్కూరు మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రజాసంఘాల ఆఫీసు నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా




గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొని మాట్లాడారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని కార్మిక కోడ్లను కుదించి నాలుగు కోడలుగా తీసుకొస్తుందని వాటి వలన కార్మికులకు నష్టం సే కోరుతుందని ఆయన అన్నారు వెంటనే ఆ ఆలోచన విరమించుకొని లేబర్ కోళ్లను రద్దు చేయాలని ఆయన అన్నారు ఈ దేశంలో సంపాదన సృష్టించేది కార్మికులేనని అట్లాంటి కార్మికులు పొట్ట కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని దేశవ్యాపిత సమ్మెలకు పిలుపునిస్తామని ఆయన అన్నారు కార్మికులంతా ఏకతాటిపైకి రావా రావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈరోజు దేశమంతా నిరసన కార్యక్రమం చేపట్టినమని ఈ నిరసన కార్యక్రమం మోడీకి చెంప పెట్టి లాంటిదని ఆయన అన్నారు కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిన ప్రభుత్వాలు కూలిపోయాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ గొర్రెల మేకల సంఘం జిల్లా నాయకులు దొంతబోయిన నాగేశ్వరరావు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బానోత్ అమల ఇనపనూరి అనురాధ రజిత సుజాత విజయ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్ నండూరి శ్రీనివాసరావు తమ్ముళ్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ, ఎం . సైదులు

## సంఘం బలోపేతానికి కృషి చేయాలి - యూనియన్

## టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక

శంషాబాద్ప్రతినిధి.మే20 (నేటి శుభోదయ): జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం.





సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు.



సీనియర్ నాయకులు గణేష్ , సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు



సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ , జాన్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ. గోపాల్ , ఇ. బుచ్చన్న , ఉపాధ్యక్షులుగా ఇ. ప్రభాకర్, పి. నర్సింహ యాదవ్ , పి. మాధవ చారి, కోశాధికారిగా ఎ . భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె. సతీష్ బాబు, పి. యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి

### కొత్తగూడెం జిల్లా రవాణా అధికారి వెంకటరమణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మే 20, ( నేటి శుభోదయ): మంగళవారం జిల్లా రవాణా కార్యాలయం లో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని,చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

## కరేడులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

### మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు



నేటి శుభోదయం ( దాసరి శ్రీనివాసులు కందుకూరు /నెల్లూరు): ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు ఇటీవల కాలంలో స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా బైక్ యాక్సిడెంట్ అయి ప్రమాదకర పరిస్థితులలో మద్రాసు గుంటూరు హాస్పిటల్ నందు ప్రమాద స్థితిలో యువకులు ఉన్నారని అధికారులు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు తప్ప స్పీడ్ బ్రేకర్లు వేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు వెంటనే పంచాయతీ కార్యదర్శి మరియు పంచాయతీరాజ్ అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడవలసినదిగా శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## పెండ్లి కుమార్తెను ఆశీర్వదించిన

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/నెల్లూరు): కందుకూరు పట్టణంలోని తానికొండవారిపాలెం నకు చెందిన మద్రిపూడి సింగయ్య కుమార్తె హారిక చౌదరి వివాహం సందర్భంగా మంగళవారం ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై హారిక చౌదరిని ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

## శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు

### గ్రంథ పాలకుడు డి .కోటేశ్వరరావు



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): ఉలవపాడు శాఖా గ్రంథాలయం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం గ్రంధపాలకుడు డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి అనంతరం పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో వారికి క్యారమ్స్,చెస్ పోటీలు నిర్వహించారు.

## పైడిపాటి వెంకట సాయి రవితేజ పెళ్లి రోజు సందర్బంగా అనాధ వృద్ధాశ్రమంలో భోజనం ఏర్పాటు



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): ఆకలితో ఉన్న వారి వద్దకే ఆహారాన్ని అందిస్తూ మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి ఆకలిని తీర్చే దిశగా శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయవాడ వాస్తవ్యులు పైడిపాటి శశిధర్ (రిటైర్డ్ ఏడీఎం ఎల్ఐసి), రామలక్ష్మీ దంపతుల కుమారుడు, కోడలు వెంకట సాయి రవితేజ,దేవి ఫణి దీప్తి పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆదరణ అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి అండ్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ) మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజు సందర్భంగా అనాధ వృద్ధులకు ఒక పూట మంచి భోజనం ఏర్పాటు చేయటం ఎంతో పుణ్య కార్యక్రము అని అన్నారు.

## టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం

### పాముల సుబ్బరాయుడు(మాజీ జెడ్పిటిసి దుత్తలూరు)



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (దుత్తలూరు/ ఉదయగిరి): టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని దుత్తలూరు మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన అప్పటి నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాలు అంటే తెలుగుదేశం పార్టీకి ఎంతో ప్రాణమని కొనియాడారు. పేద ప్రజలకు కిలో రెండు రూపాయల బియ్యం వృద్ధులకు పింఛన్ విధానాన్ని తీసుకొని వచ్చినాది కూడా తెలుగుదేశం పార్టీకి చెందుతుందని అన్నారు. అలాగే హైదరాబాద్ హైటెక్ సిటీ రూపకల్ప ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి ని ప్రపంచంలోనే కెల్లా అతి సుందరంగా ఉంచాలన్న ఉద్దేశంతో పనులను భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చేత శంకుస్థాపన చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంలో జరుగుతుందని ప్రజలు కూడా ఎంతో విశ్వాసంగా ఉన్నారు. ఉదయగిరి అభివృద్ధి కొరకు ఎక్కడో అమెరికాలో ఉంటూ ఒక ఎన్నారై ఉండి సొంతగడ్డ పై మమకారంలో అభివృద్ధి పరిచేందుకు మన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఎన్నో సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూడా ఒక తెలుగుదేశం పార్టీ దక్కుతుందన్నారు.

## మునగ,సుగంధ ద్రవ్యాల పంటలతో రైతుకు అధిక లాభం

### వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు

దమ్మపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** మునగ,సుగంధ ద్రవ్యాల పంటల సాగుతో రైతు అధిక లాభం పొందవచ్చని రైతు కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వానాకాలం సాగుకు సమయాత్తం కావడానికి అనుగుణంగా వేసవి దుక్కులు, రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి మల్చు విధానం, డ్రిప్పు వాడకాన్ని వివరించారు. అలాగే ప్రతి ఒక్క రైతు పొలంలో ఫామ్ పౌండు తయారు చేసుకుని నీటి సంరక్షణ చేయాలని కోరారు కొద్ది భాగంలో మునగా, సుగంధ ద్రవ్యాల పంటలను వేసుకొని ఆదాయం పొందవచ్చని తెలిపారు. రసాయన ఎరువులను సిఫార్సు చేసిన మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని శాస్త్రవేత్త డాక్టర్ పి. ఝాన్సీ రైతులకు వివరించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత సేంద్రియ ఎరువులైన పచ్చిరొట్ట, పంటల గురించి అలాగే విత్తన రసీదులను భద్రపరుచుకోవాలని, వర్మీ కంపోస్ట్ తయారు చేసుకునే విధానం గురించి తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు, రైతులు, కళాశాల విద్యార్థులు, వరప్రసాద్, లోకేష్, పవన్ కుమార్ రెడ్డి, జాన్ వెస్లీ, రచన, శృతి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగస్తులకు సహకరించండి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (ఉదయగిరి): ఉప ఖజానా కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే విశ్రాంత ఉద్యోగస్తులకు సేవలు అందుబాటులో ఉంచాలని వారికోసం ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలని విశ్రాంత ఉపాధ్యాయులు గాజులపల్లి రామిరెడ్డి షేక్ జాఫర్ అహమ్మద్ మంగళవారం ఖజానా అధికారికి వినతి పత్రం అందజేశారు.. నూతన ట్రెజరీ భవనం పై అంతస్తులో ఉండటం వల్ల విశ్రాంత ఉద్యోగులు పలువురు పైకి ఎక్కలేని పరిస్థితి వస్తుందని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆఫీసు వరండాలో కింద వైపున ఒక కంప్యూటర్ తో పాటు ఉద్యోగిని అందుబాటులో ఉంచాలని వారు కోరారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చు కుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### ఎం వి ఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్)




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): మండలంలోని మోట్రావులపాడు అంగనవాడి కేంద్రం నందు "కిషోరి వికాసం" కార్యక్రమంలో భాగంగా "ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు "అంశంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం .వి .ఎస్ పార్వతి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడ మైనది.పార్వతి మాట్లాడుతూ లింగ వివక్ష వల్ల ఆడపిల్లలకు సమాన అవకాశాలు, హక్కులు మరియు వనరులకు ప్రాప్యత కష్టమవుతుండటం వల్ల విద్య, ఆరోగ్యం, ఆర్థిక ,ఉద్యోగ మరియు సామాజిక రంగాలలో అసమానతల వల్ల బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణ, హింసకు గురి చేస్తున్నాయని అన్నారు .లింగ వివక్ష రకాలను,లింగ వివక్షకు కారణం విద్య లేకపోవడం, పేదరికం, పితృ స్వామ్య వ్యవస్థ, ఆచారాలు, మూఢనమ్మకాలు మొదలైనవి కారణమని అన్నారు. బాల్యవివాహాలను, లింగ వివక్షతను నిర్మూలించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించిరి. కార్యక్రమంలో ఫెసిలిటేటర్ గా ఎం ఎస్ కె షేక్. అబీద ,ఏఎన్ఎం పి. అన్నమ్మ, ఆశా వర్కర్ ఎస్ .ప్రమీల అంగన్వాడీ కార్యకర్తలు కె. సుబ్బలక్ష్మి, రత్తమ్మ ,గ్రామంలోని కిషోర్ బాలికలు ,మహిళలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమం

### మండల విద్యాధికారిణి డి. లక్ష్మి



మంథని, మే -20,**(నేటి శుభోదయ):** ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి వేసవి శిక్షణ కార్యక్రమం ను మంగళవారం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఐదు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ శిక్షణలలో బోధనాభ్యాసన ప్రక్రియలు విషయావగాహన ల పై కేంద్రీకరిస్తూ అనేక అంశాలు తెలియజేయబడతాయని, వాటన్నింటినీ సమగ్రంగా అవగాహన చేసుకుని రాబోయే విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులంతా అమలుపరచాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలపై రిసోర్స్ పర్సన్ లు బోధన అభ్యసన ప్రక్రియలపై, మూల్యాంకనంపై శిక్షణ అందించుచున్నారు. పై నాలుగు విషయాలకు తోడు పేరెంట్ టీచర్ మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గ్రంథాలయం తదితర ఇతర విషయాల మీద శిక్షణా అందించబడుతుంది. మంథని మండలంలో మొత్తం 43 ప్రాథమిక, 9 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. 91మంది ఎస్జీటీలు పనిచేయుచున్నారు. ప్రాథమిక స్థాయిలోని ఈ ఉపాధ్యాయులందరూ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా ఎర్రం రమేష్, ఈర్ల రమేష్ , లోకే రాజ్ పవన్, బి చంద్రశేఖర్, ఎన్. లక్ష్మయ్య, కే లక్ష్మణ్ , బి కిషోర్, ఎం రాము. సిఆర్పి లు టి. మల్లన్న, కే సుప్రజ, ఎం రాధిక,ఏ స్వప్న పాల్గొన్నారు.

## స్వర్గీయ సర్పంచ్ సురేఖ కుటుంబానికి అండగా ఉంటాం

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులను ఓదార్చి....మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే



గుడివాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): దొండపాడు గ్రామ సర్పంచ్ దివంగత చోరగుడి సురేఖ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమని.సోదరి సురేఖ కుటుంబ సభ్యులకు పార్టీ తరపునే కాకుండా వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. దొండపాడు గ్రామ సర్పంచ్ స్వర్గీయ చోరగుడి సురేఖ కుటుంబ సభ్యులను మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము పరామర్శించారు. తనను చూడగానే కన్నీటి పర్యంతమైన సురేఖ కుటుంబ సభ్యులను... ఆత్మీయ ఆలింగనం చేసుకున్న ఎమ్మెల్యే రాము ఓదారుస్తూ వారికి మనోధైర్యం చెప్పారు. సోదరి సురేఖ మరణం బాధాకరణమని ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలంటూ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాము ఓదార్చారు. సురేఖ కుమార్తె ఉన్నత స్థితికి చేరుకోవడానికి పార్టీ పరంగానే కాకుండా



వ్యక్తిగతంగా తాను సహకరిస్తానని, అధైర్య పడకుండా బాగా చదువు కోవాలని అన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసే సర్పంచ్ సురేఖ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. సురేఖ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, దొండపాడు గ్రామ వైస్ సర్పంచ్ శీను, టిడిపి నాయకులు చోరగుడి సుధాకర్, గుత్తా వెంకటేశ్వరరావు, లింగమనేని శివరావు, గద్దె వెంకటరావు, చోడగుడి రాజారావు, వల్లూరి అబ్బులు, ఉప్పలపాటి పాపయ్య, మెరుగుమాల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమం

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మచిలీపట్నం, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమమును నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవమును పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం సముద్రం ఒడ్డున రాష్ట్రస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారని, ఆ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు మే 21వ తేదీ నుంచి జూన్ 21 వరకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసేలా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నామని, రేపు ఉదయం నగరంలో ర్యాలీ, అనంతరం బ్యాట్మెంటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం ప్రారంభిస్తామని, ముగింపు కార్యక్రమం మంగినపూడి బీచ్ లేదా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ప్రకారం కార్యక్రమం సజావుగా నిర్వహించేలా సమన్వయం చేసుకుంటూ సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి యోగాంధ్ర కార్యక్రమాలలో యోగాభ్యాసాలు వేయించేందుకు నైపుణ్యం కలిగిన శిక్షకులను 26 మండలాలకు గుర్తించాలన్నారు. జూన్ మాసంలో పాఠశాలలు, కళాశాలల పునప్రారంభం తర్వాత అక్కడ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఉదయం 6:30 గంటలకు నగరంలోని సాయిబాబా గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లాకోర్టు సమీపంలోని బ్యాడ్మింటన్ కోర్టు ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి సంబంధించిన జెండాలు, బ్యానర్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

## గుడివాడ బస్టాండ్ సెంటర్ ముమ్మరంగా వాహనాల తనిఖీ

### టూ టౌన్ సిఐ చిన్ని నాగ ప్రసాద్



గుడివాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ బస్టాండ్ సెంటర్ లో టూటౌన్ సిఐ చిన్ని నాగ ప్రసాద్ వాహన తనిఖీలో భాగంగా ద్విచక్ర వాహనదారుల రికార్డును తనిఖీ చేశారు. హెల్మెట్ లేని వారికి హెల్మెట్ యొక్క ఉపయోగాలు వివరించి చలానాలు వేసి హెచ్చరించారు. ప్రత్యేకంగా మైనర్లు వాహనాలు నడుపుతున్న వారికి తల్లిదండ్రులు పిలిచిన అవగాహనాలు చేసి మరోసారి మీ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్ మీద పంపితే మీరే పూర్తి భాద్యులు అవుతారని, మీ మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. టాటా ఏస్, ఆటోలు వంటి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకొని, ఆటో సీజ్ చేస్తామన్నారు.అన్ని వాహనాల పాత చాలనాలు పెండింగ్ లో ఉంటే వెంటనే చెల్లించలని తెలిపారు. వాహనాల తనిఖీ కార్యక్రమంలో టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు..

## చౌలపల్లి లోఇందిరమ్మ ఇండ్లు కు అధికారుల పలు సూచనలు..

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖి..



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట్ మండలం పరిధిలోని చౌలపల్లి గ్రామంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య చౌలపల్లి గ్రామపంచాయతీ సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరియు స్థలము విస్తీర్ణం మరియు (గ్రౌండింగ్) వారికి వచ్చే పేమెంట్ విషయాలపై సూచనలు చేసి నాణ్యత మైన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శ్రీ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ మాజీ సర్పం చ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మెపై మంత్రి జోక్యం చేసుకోవాలి

### సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



మంథని, మే -20,**(నేటి శుభోదయ):** ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు.మంగళవారం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య సమ్మెకు మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ....అద్దె బస్సు డ్రైవర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు పెంచాలని రెండు జతల దుస్తులు ఇవ్వాలని అందరికీ ఉచిత బస్సు పాసులు అందించాలి. కనీస డిమాండ్లతో సమ్మె చేస్తున్నారని ఉచిత బస్సు సౌకర్యం వచ్చిన తర్వాత డ్రైవర్లపై భారాలు పడుతున్నాయని అగ్రిమెంట్ గడువు పూర్తయిన అద్దె బస్సుల యజమాన్యాలు వేతనాలు పెంచడం లేదని డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైవర్లు సమ్మెలో ఉంటే సరస్వతి పుష్కరాలకు వచ్చే ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారని మంథని ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమ్మెపై జోక్యం చేసుకొని సమ్మెను విరమింపచేయాలని అలాగే ఆర్టీసీ యాజమాన్యం కలుగజేసుకొని అద్దె బస్సుల యజమానులను డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి డ్రైవర్ల సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు మహేష్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారించాలి

### సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం,(నేటి శుభోదయ):** ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలన్నారు. బాధితులకు పరిహార పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా





అర్హులకు పథకాల లబ్ది అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎస్సి, ఎస్టీ కేసులపై వెంట వెంటనే విచారణ జరిపి, తగుచర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో చర్చించిన విషయాలపై తగుచర్యల నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశము నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి, పరిష్కరించ వలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిల్ రైట్స్ డే గురించి ప్రాథమికంగా సమావేశం జరిగే రెండు రోజుల ముందు అవగాహన కల్పించి





ఎక్కువ సంఖ్యలో ప్రజలు సమావేశానికి వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. 713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సి బాధితులు, మొత్తంగా 779 మంది బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు. తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు. సభ్యులు మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సి యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మల్లింపు జరగకుండా చూడాలన్నారు. కార్పోరేట్ కళాశాల, పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సి, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్యా పథకం పటిష్టంగా అమలుచేయాలని, కళాశాలలు, పాఠశాలలకు ఫీజు రిఅంబర్స్ మెంట్ సకాలంలో చెల్లించాలని అన్నారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏ.సి.పి.లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరిండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### సామాజిక మాధ్యమాల్లో ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రచారం కల్పించాలి

### హెచ్ఐవి హెల్ప్ లైన్ నెంబర్ 1097 కు ప్రాచుర్యం కల్పించాలి

### హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, **(నేటి శుభోదయ):** హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో



హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు. తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్ తయారు చేయాలని అన్నారు. ప్రతి నెలా ఇటువంటి ఫోన్ మెసేజ్ వీడియోలను గ్రామ వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. సరైన చికిత్స తీసుకొనే విధంగా, వచ్చిన వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నమోదవుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాప్తి నియంత్రణకు విస్తృత ప్రచారంతో, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు కూడా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.



ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు రెగ్యులర్ గా అందించి వాడే విధంగా చూడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధీరోధాత్తుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు/ నెల్లూరు): ధీరోధాత్తుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, న్యాయవాది రావులకొల్లు వెంకటేశ్వర్లు (ఆర్ వి )అన్నారు. ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళీమోహన్ సూచనతో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని కోవూరు రోడ్డు వద్దనున్న ప్రకాశం పంతులు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత ఆంధ్ర కేసరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివే అని అన్నారు. సైమన్ కమిషన్ కు ఎదురొడ్డి బ్రిటిష్ తుపాకీ కి తన గుండెను చూపించి కాల్చుమనిన దీశాలి ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులని అన్నారు. తన యావదాస్తిని స్వాతంత్రోద్యమం కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి ఆంధ్రకేసరి అని కొనియాడారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందనవనం రామ సుబ్బారావు, డాక్టర్ తన్నీరు మల్లిఖార్జునరావు, నారాయణం రాధాకృష్ణమాచార్యులు,పెట్లూరి సుబ్బారావు, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, కే.ఎస్. వెంకటేశ్వర్లు,రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్.వి.), రావులకొల్లు బ్రహ్మానందం,ఏ.వి.రావు,పిన్నమరాజు సురేష్, గాదిరాజు నాగరాజు, బి.జె.పి. వరప్రసాదరావు, శ్రీనివాస దీక్షితులు, జీ.వి.శేషగిరిరావు,వాకాణి శేషాచార్యులు, కాకర్ల రాజగోపాల్, గణపతిరాజు వాసుదేవరావు, కోట కిషోర్, చీదెండ్ల కృష్ణ,సామాను బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్ చూశారా?



వరంగల్,**(నేటి శుభోదయ):** కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'అమృత్ స్టేషన్ వరంగల్ 2024 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన జరగ్గా మే 2025 నాటికి పనులు పూర్తి కావొచ్చాయి" అని పేర్కొంటూ గతంలో ఈ రైల్వే స్టేషన్ ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉందో పోల్చేలా పలు చిత్రాలను షేర్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ను మే 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్గా పునః ప్రారంభిస్తారని వరంగల్ ఎంపీ కడియం కావ్య వెల్లడించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొనే ఈ కార్యక్రమానికి తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ఆమె పేర్కొన్నారు. వరంగల్లో ఎస్కలేటర్లు, విశాలమైన పాదచారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం తదితర వసతులు వరంగల్లో కల్పించారు అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం రూ.25.11 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్ను సుందరంగా తీర్చిదిద్దారని, ఇంకా కాజీపేటలో పనులు వేగంగా జరగాల్సి ఉందని ఎంపీ కావ్య తెలిపారు.

## హుక్కా సెంటర్ పైన శంషాబాద్ పోలీసుల దాడులు

### హుక్కా సేవిస్తున్న పలువురికి యువకుల అరెస్ట్.



శంషాబాద్ ప్రతినిధి.మే20(నేటి శుభోదయ): మంగళవారం మండల పరిధిలోని గండిగూడ గ్రామంలో గల ఎం ఆర్ జి పార్క్ హౌస్ లో పెద్ద ఎత్తున హుక్కా సెంటర్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం



అందింది. అంతటితో ఆగక డిజే పెట్టి చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని స్థానికులు పోలీదులకు సమాచారం అందించారు. ఈ హుక్కా సెంటర్ కు డిజే నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు దీంతో పైస్ ఎస్ ఎచ్ హొ(సిఐ )కే నరేందర్ రెడ్డి దేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఒక్క సెంటర్ పై దాడి చేసి పలువురికి యువకులను అదుపులోకి తీసుకున్నారు. అమ్మతులు లేకుండా డీజే నృత్యాలు చేస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న నేపథ్యంలో వారందరిపై కేసు నమోదు చేసి పిఎస్ కు తరలించారు. ఒక సెంటర్లో అరెస్ట్ అయిన వారిలో అందరూ 20 నుంచి 25 లోపు యువకులే ఉండడం గమనార్హం. ఫామ్హౌస్ ఎవరిది వీరికి అనుమతులు ఎవరు ఇచ్చారు అన్న విషయంపై శంషాబాద్ పోలీసులు సిఐ నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తును కొనసాగిస్తున్నారు. వేరు నుంచి ఒక్క సేవించే పరికరాలతో పాటు సెల్ఫోన్లో నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి
- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం
- 6 వేల ప్రైవేట్ సర్వేయర్ల నియమించి అవసరమైన శిక్షణ అందిస్తాం
- ప్రతి రెవెన్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ అధికారి నియామకం
- తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు
- ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి



పెద్దపల్లి /ఎలిగేడు, మే 20,(నేటి శుభోదయ): దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎలిగేడు



మండలం ముప్పిరితోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ & పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ టి.భాను ప్రసాద్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామని అన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి 3 సంవత్సరాలు గడిచిన రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు.గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారమే జూన్ 2 నాటికి నియమిస్తామని, ప్రతి సంవత్సరం రెవెన్యూ రికార్డు మాన్యువల్ గా రాసి గ్రామంలో నోటీసు బోర్డుపై అతికిస్తామని మంత్రి తెలిపారు.భూ సరిహద్దులతో పాటు భూమి కొలతలు పూర్తిగా వండే విధంగా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. కర్ణాటక రాష్ట్రం విధానాలను ఆలోసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో 6 వేల లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లను ఏర్పాటు చేస్తున్నామని , వీరికి మరో వారం రోజులలో శిక్షణ ప్రారంభం అవుతుందని





అన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని అనేక మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్య పరిష్కరించడమే భూ భారతి ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ సమావేశం నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారని, మొదటగా ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, జూన్ రెండు లోపు ఎంపిక చేసిన పైలెట్ మండలాలలో భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే కోర్టు వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.సిసిఎల్ఏ స్థాయిలో న్యాయం జరగకపోతే ప్రజలు కొత్తగా ఏర్పడిన ట్రిబ్యునల్ సంప్రదించ వచ్చని, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మండలం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులు రైతుల వద్దకు వస్తారని, రైతుకు ఎటువంటి సమస్య లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలు గ్యాస్ సిలిండర్ సరఫరా, 20 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్, రైతు భరోసా, డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పేదల కోసం అమలు చేశామని అన్నారు.

అర్హులందరికీ త్వరలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా అందించేందుకు సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు ఉన్న పోడు భూములను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని 12 వేల 600 కోట్లతో చేపట్టిందని అన్నారు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఎస్సారెస్పీ డీ 83,డీ86 కాల్వల క్రింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని అన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు టెండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు.భారతదేశ సరిహద్దుల అంశంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా తమ మద్దతు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో ఇందిరా గాంధీ అమెరికా నాయకత్వం ఎదిరించి పాకిస్తాన్ ను యుద్ధంలో చిత్తు చేసి ప్రత్యేకంగా బంగ్లాదేశ్ దేశాన్ని సృష్టించామని, నేడు అమెరికా ఒత్తిడికి తలొగ్గి రాజీపడటం దురదృష్టకరమని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోపే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని అన్నారు. గత 10 సంవత్సరాలు కాలంగా గత ప్రభుత్వం అసలు గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించ లేక పోయిందని అన్నారు. రైతులకు 2 లక్షల పంట రుణ మాఫీ, సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయలు బోనస్ , రైతు కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలట్ గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ అధికారి నేతృత్వంలో 2 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజల దగ్గర నుంచి భూ సమస్యలపై ఇప్పటి వరకు 11 గ్రామాలలో దాదాపు 1000 దరఖాస్తులు స్వీకరించి 132 దరఖాస్తులు పరిష్కరించామని అన్నారు. మే 30 నాటికి క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తిచేసి వచ్చిన ప్రతి భూ సమస్య దరఖాస్తు పరిష్కారం దిశగా పక్కా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద 1950 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, వీరిలో 700 ఇండ్ల వరకు బేస్మెంట్ స్థాయి నిర్మాణం జరిగిందని, ప్రతి సోమవారం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని అన్నారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో గత పాలకుల హయాంలో లక్షా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా నేడు ప్రజా ప్రభుత్వంలో 2023-24 లో 2 లక్షల 58 వేల 502 మెట్రిక్ టన్నుల, 2024-25 లో 2 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం



కొనుగోలు జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే రైతులకు ముందస్తుగా 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లింపు చేశామని , దీనికి కృషి చేసిన కలెక్టర్ , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ధూళికట్ట,ముప్పిరి తోట ,రాములపల్లి నారాయణపూర్, కొత్తపల్లి, సుగ్లాంపల్లి గ్రామాలకు కలుపుతూ రాజీవ్ రహదారి వరకు 12 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, రాబోయే 15 రోజులలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఎలిగేడు మండలానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేసుకున్నామని, 15 రోజులలో వీటి ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారని తెలిపారు. రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, నగరానికి అదనంగా మరో తహసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకులు సమస్య పరిష్కారం చేయాలని, జెన్కో సింగరేణి తరఫున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని, మరో 17 వేల పట్టాలు పెండింగ్ లో ఉన్నాయని , వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ శాఖ మంత్రి పరిష్కరించాలని కోరారు. ఎలిగేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్ లు సంజీవ్, తిరుపతి రెడ్డి రైతులు , ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేగోడ్ మండలంలోని ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ప్రారంభం



మెదక్ జిల్లా: మే,(నేటి శుభోదయ ప్రతినిధి): శ్రీనాథ్ చారి,,రేగోడ్ మండలంలో గల ప్రాథమిక స్థాయి యస్ జీటీ ఉపాధ్యాయులకు జెడ్పీహెచ్ఎస్ రేగోడ్ లో ఐదు రోజుల శిక్షణ ను మండల విద్యాధికారి గురునాథ్ గారు ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ విధిగా 5 రోజుల వృత్యంతర శిక్షణకు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ హాజరవుతూ రిసోర్స్ పర్సన్లు చెప్పే ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పరచుకొని పాఠశాలల్లోని విద్యార్థుల బోధనలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించుకోవాలన్నారు. శిక్షణకు ప్రతి ఉపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయురాలు గ్రైర్హాజరు లేకుండా 100% హాజరు కావాలన్నారు.ప్రతిరోజు హాజరును జిల్లా కేంద్రానికి పంపవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు అనూష, నవీన్, దినకర్, అజయ్, ప్రవంతి, సుధాకర్, రిశికాంత్ మరియు మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు,యంఐఎస్ శ్వేతా, సి ఆర్ పి సంతోష్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ సిద్దు, తదితరులు పాల్గొన్నారు

## నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని జయప్రదం చేయండి

మల్లెబోయిన బాల బ్రహ్మయ్య (టిడిపి సీనియర్ నాయకులు)

బొట్ల నాగార్జున (ఎంపీటీసీ తూర్పు కోడిగుడ్లపాడు)



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): పామూరు మండలం తిరగల దిన్నె లో నేడు శ్రీ మేధా దక్షిణామూర్తి, విఘ్నమూర్తి, శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల నూతన జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవము వైభవంగా జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీపీ వైస్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు మరియు పామూరు మండల టిడిపి నాయకులు హాజరవుతారని తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, ఎంపీటీసీ బొట్ల నాగార్జున లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతిష్ఠా మహోత్సవాన్ని వీక్షించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు

# బాగున్నారా

## ఆప్యాయత పలకరింపుతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం, (నేటి శుభోదయ): ఎలా ఉన్నారు, కుశలమేనా అంటూ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయు దయానంద్ ఆప్యాయంగా పలకరించారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో కలిశారు. ఈమేరకు సయ్యద్ సాదిక్ అలీ తమ ఆర్.పి.వి. సంస్థ అంశాలు, రాజకీయ విశ్లేషణలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కాసేపు ముచ్చటించారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఫ్యాన్స్





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు):సినీ నటులు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణంలోని కేబీ థియేటర్ నందు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి



ఖమ్మం, (నేటి శుభోదయ): ఖమ్మం నగరంలోని నాలుగవ డివిజన్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాలుగవ డివిజన్ అధ్యక్షులు, షేక్ అక్బర్ కుమారుడు ముజాహిద్-నస్రీన్ ల వివాహ రిసెప్షన్ ( వలీమ) వేడుక ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్లో గల కె.ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తన సంస్థ బృందంతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ పాలేరు బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు మస్తేద్ ఏ ఫర్హాన్ (ప్రెసిడెంట్ (సదర్) యాసిన్, ఉపాధ్యక్షులు డాక్టర్ నజీర్, జానీపాషా, గౌస్, జర్నలిస్ట్ జానీపాషా, మాజీ సదర్ మహమ్మద్ తదితరులున్నారు.

## జనాజ వాహన సౌకర్యం కల్పించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు సయ్యద్ సాదిక్ అలీ వినతి



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతానికి జనాజ వాహన సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు, సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి భవనములో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు చెందిన పార్థివదేహం (మయ్యత్) ఖననం నిమిత్తం సంచార జనాజా వాహనం తప్పనిసరి అయినదని, ఖమ్మం నగరంలోని పలు ఖబరస్తాన్ ల వద్దకు రవాణా ద్వారా పార్థివదేహాలను ఖననం చేసేందుకు నూతన జనాజ సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. నూతన జనాజ సంచార వాహన ఏర్పాటు జరిగే వరకు ఖమ్మం కార్పొరేషన్లో అందుబాటులో గల జనాజ సంచార వాహన సేవలను ప్రారంభించాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత ముస్లిం మైనారిటీ ప్రజలు తదితరులు న్నారు.

# దేశ సంపదను సంపన్న వర్గాలకు పంచుతున్న మోడీ

## 24న గిరిప్రసాద్ వర్ధంతి సభ
## హాజరుకానున్న డాక్టర్ నారాయణ, కూనంనేని



ఖమ్మం,(**నేటి శుభోదయ**): సిపిఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా ఈనెల 24న స్థానిక రిక్కాబజార్ హైస్కూల్ గ్రౌండ్స్లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా -సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. శాసన సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పేదల అభ్యున్నతి కోసం గిరిప్రసాద్ కృషి చేశారని సాయుధ పోరాటంలో తుపాకీ గుండుకు సైతం ఎదురు నిలిచి పోరాడిన మహోన్నతుడు గిరిప్రసాద్ -ఆశయాలను, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఈ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం -నాలుగు గంటలకు ప్రారంభమయ్యే బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు.

## రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ
## పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం

### హర్షం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్
### హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్
### తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్




విజయవాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీని ఏపీకి తరలించే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలపడం తద్వారా కళలకు కాణాచి, సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరానికి పునఃవైభవం వస్తుందని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం చట్టం - 1985లోని సెక్షన్ 3(2) ప్రకారం ఏపీలోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా సాహిత్యం, సంస్కృతుల ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా తెలుగు విశ్వవిద్యాలయం పనిచేస్తుందని తెలిపారు. అన్ని భాషలను గౌరవిస్తూనే మాతృభాషకు అగ్రతాంబూలం ఇవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలుగు భాష మరియు సాహిత్యం ఆధారంగా కళా సంస్కృతి, సంగీతం, రంగస్థల నాటకాలు, చిత్ర లేఖనం తదితర వాటిలో అధునాతన అధ్యయానికి, పరిశోధనలు సులభతరం చేయడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భవిష్యత్ లో జరిగే శాస్త్రీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రంగంలోనూ ప్రాచీన తెలుగు పరిశోధనలకు అవకాశం కల్పించబడుతుందన్నారు. అంతేగాక తెలుగు భాషా సాహిత్యాలు, కళలు, సంస్కృతి, శాస్త్రాలు సంపూర్ణంగా, సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, వారసత్వానికి వారధిగా నిలుస్తూ పవిత్ర గోదావరి చెంతన ఉన్న రాజమహేంద్రవరంలో తెలుగు వైభవంగా వెలుగొందుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో తెలుగు భాషా సంస్కృతులు, కళలు మరింతగా విరాజిల్లుతాయన్న అభిప్రాయాన్ని మంత్రి దుర్గేష్ వ్యక్తం చేశారు.

## భూ భారతి చట్టంలోని నిబంధనలకు
## అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నేటి శుభోదయ) : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ,పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు,ప్రజల నుండి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ తీరును కలెక్టర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్,దూదిగాంలను సందర్శించి,ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని నిశిత పరిశీలన జరిపారు.క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా,లేదా అన్నది గమనించారు.అర్జీదారులతో భేటీ అయ్యి వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.రెవెన్యూ బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ,భూ భారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు.డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని,అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా డెస్క్ వర్క్,ఫీల్డ్ వెరిఫికేషన్ లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య,కిరణ్మయి, సంతోష్,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన
## ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను



విజయవాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఎమ్మెల్యే సుజనా చౌదరిని మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను మంగళవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన సుజనా చౌదరి కి వైద్యులు సర్జరీ చేసి విశ్రాంతి తీసుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వెళుతున్నారు. విషయం తెలుసుకున్న సామినేని ఉదయభాను జనసేన నేతలతో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు. సుజనా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఉదయభాను ఆకాంక్షించారు. జనసేన నేతలు సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, గంజి పవన్, సమతం సత్తిబాబు, 99 టీవీ సీ. ఈ. ఓ కోడూరు గణేష్, జర్నలిస్ట్ బ్రహ్మనాయుడు తదితరులు ఉదయభానుతో కలిసి పరామర్శించారు.

### పెరుగుతున్న ఆర్థిక అసమానతలు
### కార్మికుల పట్ల కక్ష సాధింపు వైఖరి
### అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల ర్యాలీ




ఖమ్మం,(**నేటి శుభోదయ**): దేశ సంపదను సంపన్న వర్గాలకు ప్రత్యేకించి పెట్టుబడిదారులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నారని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. అటు కార్మికుల శ్రమ దోపిడీకి అవకాశం కల్పిస్తూ దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతులను దెబ్బతీస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. మంగళవారం దేశ వ్యాప్త నిరసనలో భాగంగా పాత ధర్నాచౌక్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారుల చేతుల్లో 70 శాతం దేశ సంపద పోగుపడిందని 50 శాతం జనాభా కేవలం మూడు శాతం సంపద కలిగి ఉన్నారని ఆరోపించారు. ధనవంతులను



మరింతధనవంతులుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పేదలను మరింత పేదలుగా చేసి వివక్షను పాటిస్తున్నారని ఆరోపించారు. కార్మిక కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చి శ్రమిక జనులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతుందని నాయకులు ఆరోపించారు. పని గంటలు, కనీస వేతనాలు, సామాజిక, ఉద్యోగ భద్రత సంబంధించిన హక్కులు ప్రమాదంలో పడ్డాయని వారు తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి దానిని అమలు చేయకుండా నిరుద్యోగ భారత్ మారుస్తున్నారని తెలిపారు. కార్పొరేట్లకు సంబంధించి 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి కనీస ఆలోచన చేయడం లేదన్నారు. ఒక శాతం ఉన్న బడా కార్పొరేట్ల ఆదాయం 30 శాతం పెరిగితే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల ఆదాయం 11 శాతం పడిపోయిందని వారు తెలిపారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులు కూడా తగ్గిపోతున్నాయని ధరల నియంత్రణలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని తీసుకు రావాలని రుణ మాఫీ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ బిల్లును నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరు మారక పోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సార్వత్రి సమ్మె జరగాల్సి ఉండగా దేశ పరిస్థితుల దృష్ట్యా జూలై మాసానికి వాయిదా వేసినట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజలు, యువత గురించి ఆలోచన చేయాల్సి ఉందన్నారు. ఎన్. నరేష్నాయుడు (ఐఎన్టియుసి), గాదె లక్ష్మి నారాయణ (ఏఐటియుసి), తుమ్మా విష్ణువర్ధన్ (సిఐటియు), జి. రామయ్య (టియుసిఐ), షేక్ సుభాని (ఐఎన్టిటియు) అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు, ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఏఐయుకెఎస్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, బిఆర్టియు జిల్లా నాయకులు ఎండివై పాషా, ఏఐకెఎంఎస్ నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలనేతలు పాల్వంచ కృష్ణ, భద్రం, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దొండపాటి రమేష్, పిట్టల మల్లయ్య, మోహన్రావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, విక్రం, రమ్య, శ్రీనివాస్, సివై పుల్లయ్య, ఎ. అశోక్, రమేష్, లక్ష్మి నారాయణ, ఐ. వెంకన్న, మోహన్రావు, ఎం. లక్ష్మి నారాయణ, మిడికంటి వెంకట రెడ్డి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ఆవుల వెంకటేశ్వర్లు, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి నూతన ఏసిపి రవికిరణ్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య




సాధనాలు వీరేంద్ర(**నేటి శుభోదయ**): కూకట్పల్లి మే 20, 2025.: కూకట్పల్లి ఏసీపీగా మంగళవారం రోజు ఈ.రవి కిరణ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ కూకట్పల్లి జోన్ లోని ప్రజలందరు ఏలాంటి సమస్యలు ,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మొదటి విడతగా
## 3200ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### సొంత భూమి లేనివారికి రెండో విడతలో 75 గజాల భూమి....
### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నేటి శుభోదయ): మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న ప్రథమ లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా ఉన్నాయని అన్నారు. నిజామాబాద్ నియోజకవర్గంలోని, నిజామాబాద్ రూరల్ మండలంలోని 29 మంది లబ్ధిదారులకు,మోపాల్ మండలంలోని 25 మంది లబ్ధిదారులకు,డిచ్పల్లి మండలంలోని 70 మంది లబ్ధిదారులకు,ఇందల్వాయి మండలంలోని 15 మంది లబ్ధిదారులకు,జక్రన్ పల్లి మండలంలోని 50 మంది లబ్ధిదారులకు, సిరికొండ మండలంలోని 19 మంది లబ్ధిదారులకు,మొత్తంగా 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరిగిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల పల్లి భూపతి రెడ్డి తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో పథకం ఇందిరమ్మ ఇండ్లు.నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి నిజామాబాద్ రూరల్



నియోజకవర్గం లో మొదటి విడతగా సొంతగా భూమి ఉన్న వారికి 3200 ఇండ్లను మంజూరు పత్రాలను ఇచ్చామని,కొంతమంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముగ్గు పోసుకోవడం జరిగిందన్నారు.కొంతమంది లబ్ధిదారులు బేస్ మెంట్ మీద వరకు కట్టినవారికి లక్ష రూపాయలు మొదటి విడత గా ఇవ్వడం జరిగిందని అన్నారు.సొంత భూమి లేనివారికి రెండో విడతలో 75 గజాల భూమిని ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే ప్రధాన ధ్యేయమని అన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసి నడిపించడం జరుగుతుందని,ఇందిరమ్మ శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఇది ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్,వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, చిన్నారెడ్డి,నవీన్ గౌడ్,రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు నుంచి తొలగించిన
## రెండువేల మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

### ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ



విజయవాడ, మే 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విశాఖ ఉక్కుకు చెందిన తొలగించిన 2000 మంది కాంట్రాక్టక్ట్ ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకోవాలని ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ డిమాండ్ చేశారు. పేర్మినెంట్ ఉద్యోగులకు ఎనిమిది నెలల గా రావలసిన జీత బత్యాలను తక్షణమే చెల్లించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అనేక సార్లు పత్రిక ముఖముగాను, ఆందోళనలద్వారాను ముఖ్యమంత్రి కి లేఖ ద్వారాను విశాఖ ఉక్కు పూర్వ వైభవం కోసం ప్రభుత్వ దృష్టికి పలు విధాలుగా, పలు దఫాలుగా తీసుకు వచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరేతినట్టు వ్యవహారిస్తుందన్నారు.ఇక తప్పని సరి పరిస్థితులలో విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తు - కార్మికుల ఉద్యోగ భద్రత లను దృష్టిలో పెట్టుకొని గత్యంతరం లేని పరిస్థితులలో విశాఖ ఉక్కు కర్మాగారం వద్ద బుధవారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చేపట్టే "ఆమరణ దీక్షకు " పౌర సమాజం, వివిధ రంగాల ప్రజలు అందరు నైతిక మద్దతు ఇవ్వవలసినది గా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వినమ్రముగా రాష్ట్ర ప్రజల్ని కోరుతున్నా మన్నారు. దగ్గర ప్రాంతాల జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు బుధవారం జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## విద్యాశాఖ అనుమతి లేని
## ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు చేపట్టండి.... పి.డి.ఎస్.యూ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నీటి శుభోదయ): విద్యాశాఖ అనుమతులు లేకుండా అడ్మిషన్ చేపడుతున్న ప్రైవేట్ స్కూల్స్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో సీబీయస్ సిలబస్ పేరుతో బిల్డింగ్ పూర్తి కాకముందే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్స్ చేపడుతున్నారని,ఇతర ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తోకల పేర్లు పెట్టుకొని రోబోటిక్స్ ఏసీ క్లాస్ రూమ్స్, రాయితీల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్స్ చేసుకుంటు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని,కొన్ని పేరు పొందిన ప్రైవేట్ స్కూల్స్ డొనేషన్స్ వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉందని,ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థుల ను ఒత్తిడికి గురి చేస్తున్నారని,వీటి పైన కఠిన చర్యలు తీసుకోకపోతే పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, సాయికిరణ్,ప్రవేష్,ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..

### బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి
### బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం



సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** మే 20, 2025.: రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా, బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశానికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం సమాజానికి చెందిన నాయకులు, మత పెద్దలను హాజరయ్యారు. బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశం డిఐ, ఎస్ఐలు ఇతర అధికారులతో కలిసి శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా వేడుకలు జరుపుకునేలా చూడటం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో పండుగల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని కోరారు. పండుగ కోసం "చేయవలసినవి చేయకూడనివి" విషయాలపై ముస్లిం సోదరులకు ఆయన మార్గదర్శకత్వం చేశారు. జంతువుల వ్యర్థాలను మునిసిపల్ సిబ్బంది అందిచ్చిన సంచులలో మాత్రమే పారవేయాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయడం పొరుగు ప్రాంతాలలో నీరు నిలిచిపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దని ఏసీపీ రెడ్డి శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇతర మతాల ప్రజల మనోభావాలను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పుకార్ల వ్యాప్తిని ఎదుర్కోవడానికి సోషల్ మీడియాలో కఠినమైన నిఘా ఉంచుతామని, సామాజిక వ్యతిరేక శక్తులు, అశాంతిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో డీఐ నాగిరెడ్డి, ఎస్ఐలు హాజీమియా, సరితారెడ్డి, సరళ, వెంకటేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి విద్యుత్ శాఖ అధికారుల మొబైల్ నంబర్లు మార్పు

### విద్యుత్ సమస్యలు ఉంటే ఇకనుండి ఈ నెంబర్లకు ఫోన్ చేయండి......

శంకర్ పల్లి : మే 20 (నేటి శుభోదయ): శంకర్ పల్లి విద్యుత్ శాఖ సెక్షన్ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయని మోకిలా విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మేడి రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న విద్యుత్ శాఖ అధికారుల బిఎస్ఎన్ఎల్ మొబైల్ నెంబర్లు ఎయిర్టెల్ కంపెనీ కి మారినట్లు ఆయనతెలిపారు. ఇకనుండి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. గతంలో బిఎస్ఎన్ఎల్ ఫోన్ నెంబర్లు ఉండేవని ఇకనుండి ఎయిర్టెల్ నంబర్లు వాడుకలో ఉంటాయన్నారు. డి ఈ మొబైల్ నెంబర్: 8712469551,మోకిల ఏడిఈ మొబైల్ నెంబర్: 8712469554 ,అసిస్టెంట్ ఇంజనీర్ (మోకిల) ,మొబైల్ నెంబర్: 8712469556,అసిస్టెంట్ ఇంజనీర్ (శంకర్ పల్లి),మొబైల్ నెంబర్ 8712469558,చిల్కూరు సెక్షన్ ఏఈ మొబైల్ నెంబర్:8712469565,మొయినాబాద్ ఏఈ నంబర్: 8712469559,ఫిర్యాదుల కోసం: 8712469586

# కేసీఆర్ కు నోటీసులు

## కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట
## ఏం నేరం చేశారని కేసీఆర్ ను వేధిస్తు న్నారు?
## బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నేటి శుభోదయ)హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు.విశ్వఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కేసీఆర్ కు వచ్చిన పేరుప్రతిష్టలు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం విషం కక్కుతోందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.నయాపైసా దుర్వినియోగం జరగకపోయినా ఏదో అవినీతి జరిగినట్లు అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను పక్కదారి పట్టించిన కాంగ్రెస్ జిత్తులమారి రాజకీయం చూసి గోబెల్స్ కూడా సిగ్గు పడతాడని ఆయన ఎద్దేవా చేశారు. అసలు ఏం నేరం చేశారని కేసీఆర్ ను వేధిస్తున్నారు?. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించినందుకా?. 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో కాంగ్రెస్,బీజేపీ లను గడగడలాడించి మెడలు వంచినందుకా?తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను సాకారం చేసేందుకు ఆమరణ దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి పోరాడినందుకా?. పదేళ్ల ముందు చూపు పాలనతో తెలంగాణ వరప్రదాయని 'కాళేశ్వరం' కట్టి కోటి ఎకరాలకు సాగు నీరిచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేసినందుకా?. రైతుబంధు, బీమా, ఉచిత విద్యుత్ తో రైతును రాజును చేసినందుకా?. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచి నీరిచ్చి నందుకా? అని జీవన్ రెడ్డి నిలదీశారు.కళ్యాణ లక్ష్మి స్కీమ్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు చేయడం,రూ.200 ఫించన్ రూ.3వేలకు పెంచడం,వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం,సెక్రటేరియట్ అద్భుతంగా కట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో కేసీఆర్ చేసిన నేరాలా?అని ఆయన ప్రశ్నించారు.ఉద్యోగులకు రూ.73 శాతం ఫిట్మెంట్ ,తెలంగాణ ఇంక్రిమెంట్ ,ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ఇచ్చే కేసీఆర్ కిట్, మిషన్ కాకతీయ కింద 48 వేలకు పైగా చెరువుల పునరుద్ధరణ,వేలాది చెక్ డ్యామ్ ల నిర్మాణం,బతుకమ్మ చీరల పంపిణీ, క్రిస్మస్ కానుక,రంజాన్ తోఫా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల,సీతారామ ప్రాజెక్టు నిర్మాణాలు, రూ.2 వేల కోట్లతో యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు చేస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణం వంటివి కేసీఆర్ చేసిన క్షమించరాని నేరాలా?అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఉద్యమంలో అయినా,పాలనలో అయినా, ప్రపంచాన్నే వణికించిన కరోనా విపత్తులో అయినా ప్రజలకు ధైర్యమే ఇచ్చిన ధీశాలి కేసీఆర్ ఏనాడూ పిరికిమాటలు మాట్లాడలేదని ఆయన తెలిపారు.అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చి 1.5 శాతం ఓట్లతో అడ్డి మార్ గుడ్డి దెబ్బల అధికారం దక్కించుకుని తంతే గారెల బుట్టల పడ్డోడు ఇప్పటి ముఖ్యమంత్రి అని ఆయన మండిపడ్డారు.ఏడాదిన్నర తిరగక ముందే పాలన చేతకాక చేతులు ఎత్తేసి లేకి కూతలు కూస్తూ తెలంగాణ పరువును బజారున పడేస్తున్న కాంగ్రెస్ రాష్ట్రానికి అరిష్టమన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పెట్టుడు తప్ప తిట్టుడు లేదని, సంపద పెంచి పేదలకు పంచడం ఒక్కటే కేసీఆర్ కు తెలుసని ఆయన స్పష్టం చేశారు.అన్ని వర్గాల ప్రజలు సమానంగా చూడాలని ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి ప్రతీ కంట్లో సంతోషం చూసినందుకు కేసీఆర్ కు ఇస్తున్న బహుమానం ఈ నోటీసులా?అని ఆయన దుయ్యబట్టారు. ఏం పాపం చేశారని కేసీఆర్ వెంటబడ్డారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసుల పేరుతో డైవర్షన్ పొలిటిక్స్ చేస్తోందని ఆయన మండిపడ్డారు.కేసీఆర్ కు నోటీసులు తెలంగాణ ఆత్మగౌరవానికి గొడ్డలిపెట్టుగా ఆయన అభివర్ణించారు. విచారణల పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆయన హెచ్చరించారు. రేవంత్ రెడ్డి సర్కార్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ తో గోక్కున్నోళ్లెవరు బాగుపడలేదని,కేసీఆర్ జోలికొచ్చినందుకు కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## లేబర్ కార్మిక కోడ్లు మార్చకపోతే ప్రభుత్వాన్ని మార్చేస్తాం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నేటి శుభోదయ): కార్మిక కోడ్లు మార్చకపోతే ప్రభుత్వాన్ని మార్చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రమేష్ బాబు,టి యు సి ఐ జిల్లా నాయకులు వి.కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు భూమయ్య లు అన్నారు.కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుండి కోర్టు చౌరస్తా ధర్నా చౌక్ మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి మానవహారం నిర్వహించటం జరిగింది.అనంతరం ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుండి కోర్టు చౌరస్తా ధర్నా చౌక్ మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించి మానవహారం నిర్వహించటం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గం 105 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని వాటిని ఉపసంహరించుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు పెంచాలని,కనీస పెన్షన్ తొమ్మిది వేలకు పెంచాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ థర్డ్ పార్టీ విధానాలను రద్దుచేసి అందరిని రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పులో భాగంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని బడా వ్యాపారస్తులకు సామాన్య ప్రజల టాక్స్ ల పేరుతో వసూలు చేసిన డబ్బులను సబ్సిడీలు ఇచ్చే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.నేటి నుండి జులై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం దిగిరాకపోతే జులై 9వ తేదీన కోట్లాదిమంది కార్మికులతో దేశవ్యాప్త సమ్మె నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని లేబర్ కోడ్లు రద్దు చేయని ప్రభుత్వానికి రద్దు చేయడానికి ఈ దేశ కార్మిక వర్గాన్ని ప్రజలను సిద్ధం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టీ. చక్రపాణి,రాజన్న నాయకులు ఎం దేవేందర్,తిరుపతి స్వరూప సిఐటియు రాములు, టి యు సి ఐ నరేందర్,ఐ ఎఫ్ టి యు శివకుమార్, మల్లికార్జున్,సాయన్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు తీసుకోని వారందరికి ప్రత్యేక శిబిరాల్లో టీకాలు వేయించండి...... డిఎంహెచ్ఓ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 20 (నేటి శుభోదయ): అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వరకు నెలవారి వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా ఇచ్చే క్యాచ్అప్ క్యాంపెయిన్ కార్యక్రమం జిల్లాలో నిర్వహించడం జరుగుచున్నది.టీకాలు తీసుకోకుండా తప్పిపోయిన,డ్రాప్ అవుట్ అయిన పిల్లలను సర్వే చేసి గుర్తించడం జరిగింది.ఈ ప్రత్యేక శిబిరాలను తేదీ మే 21 నుండి 28వ తేదీ వరకు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు. జిల్లాలో అర్హులైన వారు గర్భిణీ స్త్రీలు 409,అర్హులైన మొత్తం పిల్లలు 2569,ఒక సంవత్సరంలోపు పిల్లలు1709,ఐదు సంవత్సరాలు నిండిన వారు 224 గా గుర్తించడం జరిగింది.వీరి కోసం మొత్తం 705 టీకాల శిబిరాలను,మొత్తం12 ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల శిబిరాలను హైరిస్క్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.కావున ఆశాలు టీకాల కేంద్రాలకు తరలిస్తే,ఏఎన్ఎంలు టీకాలు ఇవ్వాలని,దీనికోసం పర్యవేక్షణ సిబ్బంది , వైద్యాధికారులు,జిల్లా ఉప వైద్యాధికారులు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అశోక్ పర్యవేక్షించాలని తెలియజేశారు.

## కొండకల్ గ్రామంలో ఉన్నత పాఠశాల నిర్మాణం జాప్యం

### విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితంలో




**(నేటి శుభోదయ):** మే 20, శంకర్ పల్లి: శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో రేడియల్ రోడ్ ఎక్స్టెన్షన్ 7 ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో, గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూల్చివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, పాత పాఠశాలను తొలగించే ముందు కొత్త భవనాన్ని నిర్మించాలన్న హామీ ఇంకా నెరవేరలేదు. ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ ప్రజలకు "కొత్త పాఠశాల నిర్మిస్తాం" అంటూ హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కాలేదు. గ్రామ మధ్యలో ఉన్న శిథిలావస్థలోని ప్రాథమిక పాఠశాల స్థలాన్ని వినియోగించి, అక్కడే ఉన్నత పాఠశాల నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నప్పటికీ, పాలకులు స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఆలస్యంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతున్నదన్న ఆందోళన తల్లిదండ్రులలో నెలకొంది. పాఠశాల లేకుండా విద్య కొనసాగించడం ఎలా?" అనే ప్రశ్నతో గ్రామస్థులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. పాఠశాల కూల్చివేయడంలో త్వరితగతిన చర్యలు తీసుకున్న ప్రభుత్వం, నిర్మాణంలో మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తోంది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొండకల్ గ్రామ ప్రజలు అధికారులను వెంటనే స్పందించి, నూతన జిల్లా ఉన్నత పాఠశాల నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వైరా లో జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోండి



ఏన్కూర్,**(నేటి శుభోదయ):** ఈనెల 24 న వైరా లో జరిగే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు. మంగళవారం ఏన్కూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 80 ప్రవేట్ సంస్థల సహకారంతో 5 000 ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్నట్లు నిరుద్యోగ యువకులకు చక్కని అవకాశమని ఆయన అన్నారు. సంవత్సరన్నర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్కు దక్కిందని అన్నారు. వైరా లో జరిగే మెగా జాబ్ మేళా కు గ్రామపంచాయతీ సెక్రటరీ లు, ఎంపీడీవో లు ఆశా వర్కర్లు, వివిధ శాఖ అధికారులు, సహకరించి మెగా జాబ్ మేళాను



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏడు, నుంచి పదవ తరగతి ,ఐటిఐ, డిప్లమా, బిటెక్ ,పీజీ ,లాంటి నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనవచ్చు ని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మెగా జాబ్ మేళా కు వచ్చే నిరుద్యోగ యువతీ, యువకులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖ అధికారులు తో పోలీసులు సమన్వయం చేసుకొని ఈ మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జాబ్ మేళా వాల్ పోస్టర్ ను పార్టీ నాయకులు సమక్షంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.వీ.ఎస్ నారాయణ ,ఏవో నరసింహారావు, ఏన్కూర్ ఎస్సై రఫీ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,భూక్య లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ ,మేడ ధర్మారావు ,వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాలోతు నరసింహారావు, వక్కంతల నాగర్జున్,సామెల్, తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్, పూర్ణకంటి మైసరావు, తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ పల్లి విద్యుత్ శాఖ అధికారుల మొబైల్ నంబర్లు మార్పు....

### విద్యుత్ సమస్యలు ఉంటే ఇకనుండి ఈ నెంబర్లకు ఫోన్ చేయండి......

శంకర్ పల్లి : మే 20 (నేటి శుభోదయ): శంకర్ పల్లి విద్యుత్ శాఖ సెక్షన్ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయని మోకిలా విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మేడి రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న విద్యుత్ శాఖ అధికారుల బిఎస్ఎన్ఎల్ మొబైల్ నెంబర్లు ఎయిర్టెల్ కంపెనీ కి మారినట్లు ఆయనతెలిపారు. ఇకనుండి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు. గతంలో బిఎస్ఎన్ఎల్ ఫోన్ నెంబర్లు ఉండేవని ఇకనుండి ఎయిర్టెల్ నంబర్లు వాడుకలో ఉంటాయన్నారు. డి ఈ మొబైల్ నెంబర్: 8712469551,మోకిల ఏడిఈ మొబైల్ నెంబర్: 8712469554 ,అసిస్టెంట్ ఇంజనీర్ (మోకిల) ,మొబైల్ నెంబర్: 8712469556,అసిస్టెంట్ ఇంజనీర్ (శంకర్ పల్లి),మొబైల్ నెంబర్ 8712469558,చిల్కూరు సెక్షన్ ఏఈ మొబైల్ నెంబర్:8712469565,మొయినాబాద్ ఏఈ నంబర్: 8712469559,ఫిర్యాదుల కోసం: 8712469586

## హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను విడుదల చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**(నేటి శుభోదయ):** మే 20 / శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి రవీందర్ 14 సంవత్సరాల ఐటీ పరిశ్రమ అనుభవం తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి, ఐటీ రంగం కోసం టెక్‌గ్రాడ్స్ అనే నూతన స్టార్టప్‌ను ఇటీవల స్థాపించారు. హైదరాబాద్‌కి చెందిన తొలి జాబ్ టెక్ కంపెనీ 'టెక్‌గ్రాడ్స్' బ్రోచర్ ను మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగరంలోని ఆయన నివాసంలో విడుదల చేశారు. టెక్‌గ్రాడ్స్ వ్యవస్థాపకుడిని అభినందిస్తూ తన నియోజకవర్గం నుంచి వచ్చిన ఈ సామాజిక ప్రేరణతో కూడిన స్టార్టప్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎంపీ రవీందర్ ను ఆకాంక్షించారు. రవీందర్ మాట్లాడుతూ టెక్‌గ్రాడ్స్ లక్ష్యం డిగ్రీ, బీఈ., బీటెక్ విద్యార్థులు, ఐటీ ఆసక్తిగల అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శనం, ఇంటర్న్‌షిప్స్, జాబ్ రెడీనెస్, టాప్ ఎంఎన్సీ కంపెనీల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం. ఈ సంస్థ విద్యా వ్యవస్థ, ఐటీ పరిశ్రమ మధ్య గల నైపుణ్య ఖాళీని పూడ్చేందుకు ఐటీ పరిశ్రమ నిపుణుల సహకారంతో ప్రత్యేకమైన ప్రోగ్రామ్స్‌ను రూపొందించింది. ఉద్యోగంలో ఉన్న ఐటీ నిపుణులకు కూడా తక్కువ సమయంలో కెరీర్‌ను అభివృద్ధి చేసుకునే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రోగ్రామ్‌లు అందిస్తున్నారు. టెక్‌గ్రాడ్స్ కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, ఐటీ రంగంలో విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సమగ్ర మద్దతును అందించే జాబ్ టెక్ ప్లాట్‌ఫార్మ్. ఈ సంస్థ సేవలను పొందదలచిన వారు వెబ్‌సైట్ www.tekgrads.com లేదా మెయిల్ ఐడి support@tekgrads.com ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

## 37,500రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది అందచేత



**సాధనాల వీరేంద్ర(నేటి శుభోదయ): కూకట్పల్లి మే 20, 2025. : కూకట్పల్లి నియోజకవర్గంలోని జగ్గయ్య నాగరాజు కి 37,500/-**



**రూపాయల చెక్కు, మంజూరైనవి.కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 37,500/- రూపాయలు మంజూరు అయినవి. అట్టి చెక్కులను శ్రీ బండి రమేష్ గారి చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య , పి ఆర్ నాయుడు, రాజు ముదిరాజ్, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, శ్రీ భట్టి విక్రమార్క గారికి లిశ్రీ బండి రమేష్ గారికి మరియు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు....**

## 23న జహీరాబాద్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాక



సంగారెడ్డి జిల్లా: మే 20, (నేటి శుభోదయ )..శ్రీనాథ్ చారి ): సంగారెడ్డి జిల్లాకు ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విచ్చేయుచున్న సందర్భంగా మంగవారం నాడు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి గారు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గనికి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విచ్చేయుచున్నారు కావున సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా అధికారులతో జహీరాబాద్ లో జరిగే సభ మరియు జిల్లా అభివృద్ధికి కావలసిన నిధుల గురించి మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి గారికి విన్నవించాలని జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లి ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు..

## సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?: జగన్

అమరావతి: టిడిపికి బలం లేకున్నా ఉప ఎన్నికల్లో గెలిచినట్టు ప్రకటించుకుంటున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. నరసరావుపేట, కారంపూడిలో గెలిచామని ప్రకటించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..కుప్పం మొదలు ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితని, రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదని మండిపడ్డారు. సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?నని జగన్ ప్రశ్నించారు. పోలీసులను పెట్టి వైఎస్ఆర్ సిపి సభ్యులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యలమంచిలిలో తమ పార్టీ గట్టిగా నిలబడి గెలిచామని చెప్పారు. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత రావాలంటే సమయం పడుతుందని, కూటమి ప్రభుత్వంపై నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలియజేశారు. తనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు హామి ఇచ్చారని, జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నారని పేర్కొన్నారు. కానీ వాటన్నింటినీ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. "మన ప్రభుత్వంలో మేనిఫెస్టోతో గడప గడపకూ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి వెళ్లాము. మనం చేసిన మంచి ఎక్కడికీ పోదు." అని అన్నారు. 10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రభుత్వాన్ని ఫుట్బాల్ లా తంతారని ధ్వజమెత్తారు. హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉందని, మాట ఇవ్వడమంటే వెన్ను పోటని బాబు నిరూపించారని విమర్శించారు. పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని చెప్పారు. రూ.3600 కోట్లు పెండింగ్ లో పెట్టారని, ఆరోగ్య ఆసరాలను పూర్తిగా ఎత్తివేశారని అన్నారు. వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని జగన్ స్పష్టం చేశారు.

## హిందూ-ముస్లిం రాజకీయాలే.. అన్ని సమస్యలకు మూల కారణం: కెజ్రీవాల్

న్యూఢిల్లీ: గత 75 సంవత్సరాలుగా ప్రధాన పొలిటికల్ పార్టీలు ఆచరిస్తున్న హిందూ-ముస్లిం రాజకీయాలే దేశంలోని అన్ని సమస్యలకు మూల కారణమని ఢిల్లీ మాజీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మంగళవారం పార్టీ విద్యార్థి విభాగం- అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఫర్ ఆల్టర్నేటివ్ పాలిటిక్స్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. "మన దేశం చాలా సమస్యలతో సతమతమవుతోంది. ప్రజలకు ఆహారం, విద్య అందుబాటులో లేదు. ఇలా ఎందుకు జరుగుతోంది?.. ఎందుకంటే బిజెపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు గత 75 సంవత్సరాలుగా రాజకీయాల్లో మాత్రమే మునిగిపోయాయి" అని విమర్శించారు. "ఈ పార్టీలు మన పాఠశాల పిల్లలకు హిందూ-ముస్లిం గురించి మాత్రమే బోధిస్తున్నాయి. మన దేశంలో సమస్యలకు ఇదే మూల కారణం" అని ఆయన అన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం.. దేశ రాజధానిలో విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. నగరంలో సుదీర్ఘ విద్యుత్ కోతలపై ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. "ఇప్పుడు ఢిల్లీలో మూడు నుండి నాలుగు గంటల పాటు విద్యుత్ కోతలు ఉన్నాయి. ఇలా గతంలో జరగలేదు. మూడు నెలల్లోనే, వాళ్లు(బిజెపి) ఢిల్లీలో విద్యను నాశనం చేయడం ప్రారంభించారు" అని ఆయన మండిపడ్డారు. ఆప్ పదేళ్ల పాలనలో ప్రైవేట్ పాఠశాల మాఫియా ఫీజులు పెంచడానికి అనుమతించలేదని ఆయన చెప్పారు. ఎన్నికలను పూర్తి నిజాయితీతో ఎదుర్కోవచ్చని ఆప్ నిరూపించిందని కేజ్రీవాల్ అన్నారు. ASAP గురించి మాట్లాడుతూ.. ఫోరం కింద దేశవ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో విద్యార్థి సాంస్కృతిక బృందాలు ఏర్పడతాయని ఆయన చెప్పారు.ం

## తిరువూరు మున్సిపల్ ఎన్నిక హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ టిఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్ కౌన్సిలర్లకు అరగంటలో భద్రతా ఏర్పాట్లు చేయాలని హైకోర్టు ఆదేశించింది. డిసిపి స్థాయి అధికారితో కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని వివరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోర్టుకు విన్నవించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను పోలీసులు పాటించడం లేదని కోర్టుకు న్యాయవాదులు తెలిపారు. తక్షణమే ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టాలని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం నుండి తిరువూరులో టిడిపి శ్రేణులు అరాచకం సృష్టిస్తున్నాయి. వైసిపి కౌన్సిలర్లను ఎన్నికలకు రాకుండా అడ్డుకోవడానికి టిడిపి కుట్రలు చేస్తోందని వైసిపి ఆరోపణలు చేస్తుంది. వైసిపి కౌన్సిలర్లపై దాడి చేయడానికి టిడిపి కుట్రలు పన్నుతోందన్నారు. తిరువూరు నగర పంచాయతీ కి సంబంధించి మొత్తం 20 మంది కౌన్సిలర్లులకు ఓటు హక్కు ఉండగా ఎక్స్ అఫీషియల్ హోదాలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి మొత్తం 21 ఓట్లు ఉన్నాయి. టిడిపికి ముగ్గురు కౌన్సిలర్లు ఉండగా, వైసిపికి చెందిన కౌన్సిలర్లలో కాకర్లమూడి సుందర్ కుమార్, పసుపులేటి శరత్ బాబు తెదేపాలో చేరారు. మరో ఇద్దరు వైసిపి కౌన్సిలర్లు దారా పద్మా నీలిమ, గతం కస్తూరిబాయి కూడా తెలుగుదేశం పార్టీకి బయట నుండి మద్దతు ఇస్తున్నట్టు సమాచారం. దీంతో టిడిపి 9, వైసిపికి 12 ఓట్లు ఉన్నాయి. వైసిపికి చెందిన కౌన్సిలర్ రమాదేవి విదేశాల్లో ఉండడంతో వైసిపి బలం 11కి పడిపోయినట్టు సమాచారం.



# ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్ వేదికలు ఖరారు.. ఫైనల్ ఎక్కడంటే?



ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్, ఫైనల్ వేదికలను బీసీసీఐ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం.. ఈ ఏడాది సీజన్ ప్లే ఆఫ్స్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను ముల్లాన్‌పూర్ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదిక కానున్నట్లు వార్తలు వినిఽస్తున్నాయి. మంగళవారం జరిగిన సమావేశంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్రిక్‌బజ్ తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. కాగా షెడ్యూల్ ప్రకారం.. మే 25న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉండేది. అయితే భారత్ -పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా వారం రోజులు పాటు ఈ ఏడాది సీజన్ వాయిదా పడడంతో..

షెడ్యూల్‌లో బీసీసీఐ మార్పులు చేసింది. ఫైనల్ మే 25కు బదులుగా జూన్ 3న నిర్వహించినున్నట్లు భారత క్రికెట్ బోర్డు వెల్లడించింది. కానీ ఫైనల్ మ్యాచ్ వేదికను మాత్రం ఖారారు చేయలేదు. తుదిపోరుకు ఆతిథ్య మిచ్చేందుకు బెంగాల్ క్రికెట్ అసోషియేషన్ సిద్దంగా ఉన్నప్పటికి..

నైరుతి రుతుపవనాలు కారణంగా కోల్‌కతాకు భారీ వర్ష సూచన ఉంది. ఈ క్రమంలో బీసీసీఐ ఫైనల్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్‌కు ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి కానుంది. గతంలో 2022, 2023 సీజన్‌లలో ఈ వేదికలోనే ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. వాస్తవానికి.. ఫైనల్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ల సొంత మైదానంలో నిర్వహిస్తారు. ఐపీఎల్-2023 విజేతగా చెన్నై సూపర్ కింగ్స్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచినందున గతేడాది సీజన్ ఫైనల్‌కు చెన్నైలోని చెపాక్ స్టేడియం ఆతిథ్యం ఇచ్చింది. కానీ ఇప్పుడు అనివార్య కారణాల వల్ల ఫైనల్ వేదిక కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు తరలిపోనుంది.

ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ తాత్కాలిక షెడ్యూల్
మే 29: క్వాలిఫైయర్ 1 - ముల్లన్‌పూర్
మే 30: ఎలిమినేటర్ - ముల్లన్‌పూర్
జూన్ 1: క్వాలిఫైయర్ 2 - అహ్మదాబాద్
జూన్ 3: ఫైనల్ - అహ్మదాబాద్




# ముంబై ఇండియన్స్‌లోకి బెయిర్‌స్టో.. మరో ఇద్దరు కూడా..!



జాతీయ జట్టు విధుల కారణంగా ప్లే ఆఫ్స్‌కు దూరం కానున్న ర్యాన్ రికెల్టన్ (సౌతాఫ్రికా), కార్బిన్ బాష్ (సౌతాఫ్రికా), విల్ జాక్స్ (ఇంగ్లండ్) స్థానాలను ముంబై ఇండియన్స్ మరో ముగ్గురితో భర్తీ చేసుకుంది. విల్ జాక్స్‌కు ప్రత్యా?మ్నాయంగా జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), ర్యాన్ రికెల్టన్‌కు ప్రత్యామ్నాయంగా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లండ్), కార్బిన్ బాష్‌కు ప్రత్యామ్నాయంగా చరిత్ అసలంకను (శ్రీలంక) జట్టులోకి తీసుకుంది. వీరు ముగ్గురు ఒకవేళ ?ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే అందుబాటులో ఉంటారు. లీగ్ చివరి మ్యాచ్ వరకు జాక్స్, రికెల్టన్, బాష్ అందుబాటులో ఉంటారు. బెయిర్‌స్టోను ముంబై యాజమాన్యం రూ.5.25 కోట్లకు సొంతం చేసుకుంది. గ్లీసన్‌ను రూ. కోటికి, అసలంకను రూ. 75 లక్షలకు దక్కించుకుంది. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే మూడు ప్లే ఆఫ్స్ బెర్త్‌లు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్) ఖరారయ్యాయి. మిగిలిన ఏకైక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఇరు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా, వీరి ప్లే ఆఫ్స్ భవితవ్యం మే 21న జరిగే మ్యాచ్‌తో దాదాపుగా డిసైడైపోతుంది. ఆ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ, ముంబై తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో ముంబై గెలిస్తే ఇంకో మ్యాచ్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ అప్పుడే ఖరారు కాదు. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై (మే 24) కూడా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారవుతుంది. ఒకవేళ ఢిల్లీ.. ముంబైపై గెలిచి, పంజాబ్ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్ బెర్త్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. మే 26న జరిగే మ్యాచ్‌లో పంజాబ్‌పై గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ముంబై ఆ మ్యాచ్‌లో కూడా ఓడితే లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది. కాగా, నిన్నటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ కూడా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఇదివరకే సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్ లీగ్ దశలో తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. ఈ మ్యాచ్‌ల్లో జయాపజాలు టాప్-2 బెర్త్‌లను డిసైడ్ చేస్తాయి. లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యే సరికి టాప్-2 పోజిషన్స్‌లో ఉండే జట్లకు ప్లే ఆఫ్స్‌లో ఓ మ్యాచ్ ఓడినా మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లకు ఆ అవకాశం ఉండదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడే జట్టు లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది.

# ధోనికి ఒకటి.. సంజూకు రెండు..
## ఒకే మ్యాచ్‌లో భారీ మైలురాయిపై కన్నేసిన సీఎస్‌కే, రాజస్థాన్ కెప్టెన్లు



ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ (మే 20) నామమాత్రపు మ్యాచ్ జరుగనుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఇదివరకే నిష్క్రమించిన సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల కెప్టెన్లు ధోని, సంజూ శాంసన్ ఓ భారీ మైలురాయిపై కన్నేశారు. ధోని ఓ సిక్సర్, సంజూ రెండు సిక్సర్లు బాదితే టీ20ల్లో 350 సిక్సర్ల మార్కును తాకుతారు. పొట్టి క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు 33 మంది మాత్రమే ఈ మైలురాయిని తాకారు. పొట్టి క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు (1056) బాదిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ తర్వాతి స్థానాల్లో పోలార్డ్ (908), రసెల్ (747), పూరన్ (634), అలెక్స్ హేల్స్ (560), మున్రో (557), రోహిత్ (542), జోస్ బట్లర్ (537), మ్యాక్స్‌వెల్ (530) ఉన్నారు (టాప్-10లో). ఇదిలా ఉంటే, నేటి మ్యాచ్ నామమాత్రం కావడంతో ఇరు జట్ల బ్యాటర్లు చెలరేగే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజస్థాన్ ఆటగాళ్లు ఆకాశమే హద్దు అన్న రీతిలో బ్యాటింగ్ చేయవచ్చు. ఈ సీజన్‌లో ఆ జట్టు బ్యాటర్లు మొదటి నుంచి విధ్వంసం సృష్టిస్తున్నప్పటికీ లక్ కలిసి రాలేదు. యశస్వి జైస్వాల్, కుర్ర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మరో సారి తెగబడి ఆడే ఛాన్స్ ఉంది. కొత్తగా జట్టులోకి వచ్చిన ప్రిటోరియస్ కూడా బ్యాట్‌కు పని చెప్పవచ్చు ఈ సీ జన్ లో చాలా మ్యాచ్‌ల్లో రాయల్స్ గెలుపు వాకిట బోల్తా పడింది. ఇలా జరిగినందుకు ఈ సీజన్‌లో ఆ జట్టుపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ సీజన్‌లో రాయల్స్ ఇప్పటివరకు ఆడిన 13 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. నేడు సీఎస్‌కేతో జరుగబోయే మ్యాచ్ రాయల్స్‌కు ఈ సీజన్‌లో చివరిది. కాబట్టి సీజన్‌ను గెలుపుతో ముగించి పరువు కాపాడుకోవాలని రాయల్స్ భావిస్తుంది. సీఎస్‌కే విషయానికొస్తే.. ఈ జట్టు బ్యాటర్లు కూడా నేటి మ్యాచ్‌లో విజృంభించే అవకాశం ఉంది. ఈ జట్టు బ్యాటర్లు ఎదురుదాడి చేస్తే పోయేదేముందన్న రీతిలో బ్యాటింగ్ చేయవచ్చు. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్లు మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే అవకాశం ఉంది. కుర్ర బ్యాటర్లు ఆయుశ్ మాత్రే, ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్ నుంచి రికార్డు? విన్యాసాలు ఆశించవచ్చు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన సీఎస్‌కే కేవలం మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఇరు జట్లు ఐపీఎల్‌లో ఇప్పటివరకు 30 మ్యాచ్‌ల్లో తలపడగా.. సీఎస్‌కే 16, రాయల్స్ 14 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. 2020 నుంచి ఇరు జట్ల మధ్య జరిగిన 9 మ్యాచ్‌ల్లో రాయల్స్ ఏడింట విజయాలు సాధించింది. నేటి మ్యాచ్ నామమాత్రం కావడంతో ఇరు జట్లు ప్రయోగాల బాటపట్టవచ్చు.

**తుది జట్లు (అంచనా)..**

సీఎస్‌కే: ఆయుష్ మ్హాత్రే, డెవాన్ కాన్వే, ఉర్విల్ పటేల్, రవీంద్ర జడేజా, డెవాల్డ్ బ్రీవిస్, శివమ్ దూబే, %మీా% ధోని (కెప్టెన్), ఆర్ అశ్విన్, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్/మతీషా పతిరానా రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్ (కెప్టెన్), రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, లువాన్-డ్రే ప్రిటోరియస్, వనిందు హసరంగా, క్వేనా మఫాకా, తుషార్ దేశ్‌పాండే, కుమార్ కార్తికేయ, నాంద్రే బర్గర్, అశోక్ శర్మ/శుభమ్ దూబె

# చరిత్ర సృష్టించిన లక్నో ప్లేయర్లు.. ఐపీఎల్‌లో ఇలా జరగడం? ఇదే తొలిసారి..!

ఐ పీ ఎల్ లో లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్లు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. లీగ్‌లో మునుపెన్నడూ జరగని విధంగా ఈ సీజన్‌లో లక్నోకు చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటారు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఓ సీజన్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన ముగ్గురు విదేశీ ఆటగాళ్లు 400 పరుగుల మార్కును దాటడం ఇదే మొదటిసారి. (మే 19) సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో బ్యాటింగ్ త్రయం ఎయిడెన్ మార్క్రమ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ ఈ ఘనత సాధించింది. సీజన్ ప్రారంభం నుంచి భీకర ఫామ్‌లో ఉన్న ఈ ముగ్గురు సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ సత్తా చాటారు. ఈ మ్యాచ్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. మార్ష్ (61), మార్క్రమ్ (61), పూరన్ (45) సత్తా చాటడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌కు ముందే పూరన్ 400 పరుగులు పూర్తి చేయగా.. మార్క్రమ్, మార్ష్ ఈ మ్యాచ్‌లో 400 పరుగుల మైలురాయిని తాకారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన పూరన్ నాలుగు అర్ధ సెంచరీల సాయంతో 455 పరుగులు చేయగా.. మార్ష్ 11 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో 443 పరుగులు.. మార్క్రమ్ 12 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ సెంచరీల సాయంతో 409 పరుగులు చేశారు. ఈ సీజన్ లీడింగ్ రన్ స్కోరర్ల జాబితాలో పూరన్ 9, మార్ష్ 10, మార్క్రమ్ 12 స్థానాల్లో ఉన్నారు. ఈ సీజన్‌లో ముగ్గురు విదేశీ బ్యాటర్లు అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నా లక్నో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోవడం సోచనీయం. నిన్న సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పూరన్, మార్ష్, మార్క్రమ్ సత్తా చాటినా లక్నో గెలవలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఓటమితో లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో లక్నో తరఫున ఈ ముగ్గురు మినహా బ్యాటింగ్‌లో ఎవ్వరూ రాణించలేదు. అడపాదడపా బదోని బ్యాట్‌కు పని చెప్పాడు. మిడిలార్డర్‌లో పంత్ ఘోరంగా విఫలం కావడం.. సరైన ఫినిషర్ లేకపోవడం ఈ సీజన్‌లో లక్నో కొంపముంచాయి. బౌలింగ్‌లో ఆవేశ్ ఖాన్, దిగ్వేశ్ రాఠీ పర్వాలేదనిపించినా వీరికి సహకరించే బౌలర్లే కరువయ్యారు. రవి బిష్ణోయ్ ఈ సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. పేసర్ ఆకాశ్‌దీప్ తేలిపోయాడు. మరో పేసర్ ప్రిన్స్ యాదవ్ అవకాశాలు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. సీజన్ ప్రారంభ మ్యాచ్‌లకంతా దూరంగా ఉండిన మయాంక్ యాదవ్ రెండు మ్యాచ్‌లు ఆడి తిరిగి గాయపడ్డాడు. వీటన్నిటికి మించి రిషబ్ కెప్టెన్సీలో లోపాలు ఈ సీజన్‌లో లక్నో ఖేల్ ఖతం చేశాయి. మార్క్రమ్, మార్ష్, పూరన్ ఫామ్ మినహా ఈ సీజన్‌లో ల?క్నో గురించి చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఈ సీజన్‌లో లక్నోకు మరో రెండు లీగ్ మ్యాచ్‌లు (మే 22న గుజరాత్‌తో, మే 27న ఆర్సీబీతో) మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌ల్లోనైనా గెలిచి పరువు కాపాడుకోవడం? తప్ప లక్నో చేయగలిగిందేమీ లేదు.



# మా వ్యూహాలు మార్చాల్సిన పనిలేదు: సీఎస్‌కే హెడ్‌కోచ్



తన దృష్టిలో ఎప్పటికీ అనుభవానికి పెద్ద పీట ఉంటుందని చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గతంలో సీనియర్లతోనే తాము వరుసగా టైటిల్స్ గెలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. కాగా ఐపీఎల్-2025 లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా అపవాదు మూటగట్టుకున్న సీఎస్‌కే.. పాయింట్ల పట్టికలో అట్టడుగున కొనసాగుతోంది ఇప్పటికి ఆడిన 12 మ్యాచ్‌లలో కేవలం మూడు మాత్రమే గెలిచి దారుణంగా విఫలమైంది.

సీనియర్లు విఫలం

యువ ఆటగాళ్లు ఆయుశ్ మాత్రే, నూర్ అహ్మద్, డెవాల్డ్ బ్రెవిస్ లాంటివారు రాణించినా... జట్టు నమ్ముకున్న సీనియర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, దీపక్ హుడా లీగ్‌లో ఎంతో అనుభవం ఉన్నా కనీస ప్రదర్శన ఇవ్వలేదు. అయితే తమ టీమ్ వైఫల్యానికి పలు కారణాలు ఉన్నాయని కోచ్ ఫ్లెమింగ్ అన్నాడు. అయితే, ఆటగాళ్ల వయసు ఇందుకు కారణం కాదని పేర్కొన్నాడు.

అనుభవం అమూల్యమైంది

'ఆటగాళ్ల వయసు ఎంత ఎక్కువగా ఉందనేది నేను పట్టించుకోను. నా దృష్టిలో అనుభవం అమూల్యమైంది. గత కొన్నేళ్లలో మాకు అదే ఎన్నో విజయాలు అందించింది. ఈ సీజన్‌లో అది పని చేయకపోవచ్చు. ఫలితం అందరికీ నిరాశ కలిగించిన మాట వాస్తవమే కానీ వైఫల్యానికి వేర్వేరు కారణాలు ఉన్నాయి' అని ఫ్లెమింగ్ అభిప్రాయపడ్డాడు. ఇన్నేళ్లుగా చెన్నై టీమ్ సీనియర్ల ఆటతో అనుసరిస్తున్న వ్యూహాలను ఇకపై కూడా మార్చాల్సిన అవసరం లేదని స్టీఫెన్ ఫ్లెమింగ్ అన్నాడు. 'సీనియర్లపై నమ్మకం ఉంచడంతో పాటు ప్రతిభాన్వేషణ కూడా ఈ సమయంలో ముఖ్యం. జట్టులో యువ ఆటగాళ్లు ఉండాలని అందరూ అంటున్నారు. కానీ వారందరినీ వెతికి తెచ్చుకోవాలి కదా. జట్టులో వారు సరిపోతారో లేదో చూడాలి. అనుభవజ్ఞులతో కలిపి వారిని ఆడించాలి. ఈ సీజన్‌లో కొందరు కొత్త కుర్రాళ్లు చెలరేగడం నిజమే అయినా అత్యధిక పరుగులు, అత్యధిక వికెట్ల ఆటగాళ్ల జాబితా చూస్తే ఐపీఎల్‌లో అనుభవం ఉన్నవారే కనిపిస్తారు. మాకు ఈ సీజన్ పెద్ద సవాల్‌గా నిలిచింది. ఇకపై మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటాం' అని ఫ్లెమింగ్ వివరించాడు.

# సీజన్ ముగిసాక.. ఫ్రాంచైజీలు వదిలే నలుగురు ఖరీదైన ప్లేయర్స్! లిస్ట్ లో మిస్టర్ ఐపీఎల్?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ముగిసిన నేపథ్యంలో, కొన్ని ప్రముఖ భారతీయ ఆటగాళ్లు తమ నిరుత్సాహకరమైన ప్రదర్శనల కారణంగా వారి జట్లు వదిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీ ధరలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ ఆటగాళ్లు అంచనాలను అందుకోలేకపోయారు. కొన్ని జట్లు వచ్చే సీజన్ కోసం బడ్జెట్‌ను సమతుల్యం చేసేందుకు వీరిని విడుదల చేసే అవకాశం ఉంది. అలా విడుదలయ్యే అవకాశమున్న నలుగురు

ప్రముఖ ఆటగాళ్లు వీరే:

1. సంజు సాంసన్

ఇది కొంత ఆశ్చర్యకరంగా ఉన్నా, రాజస్థాన్ రాయల్స్ తన ప్రస్తుత కెప్టెన్ సంజు సాంసన్‌ను వదిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ ఆయనను వచ్చే సీజన్ కోసం తీసుకోవాలని ఆసక్తిగా ఉందన్న ఉన్నాయి. RR జట్టులో ఇప్పటికే యశస్వి జైస్వాల్ మరియు వైభవ్ సూర్యవంశి ఓపెనర్లు ఉండగా, సాంసన్ నంబర్ 3లో బ్యాటింగ్ చేయాల్సి వస్తుంది. ఇది భారత జట్టులో చోటు దక్కించుకోవడంలో సమస్యగా మారొచ్చు. RR మాత్రం ఆయన్ను ఓపెనింగ్‌కు పెట్టే అవకాశం కల్పించవచ్చు. RR లో రియాన్ పరాగ్, జైస్వాల్ లాంటి నాయకత్వ ప్రత్యామ్నాయాలు ఉండటంతో, గత రెండు సీజన్లలో జట్టు బలహీనంగా ఉండటంతో, కెప్టెన్సీలో మార్పు రావచ్చు. అదే సమయంలో %జూఖ%లో రుతురాజ్ నాయకత్వం ఆశాజనకంగా లేకపోవడం వల్ల, వారు సాంసన్‌ను కెప్టెన్‌గా తీసుకునే అవకాశమూ ఉంది.

2. రిషభ్ పంత్

భారీ ధర, నాయకత్వ భారం రిషభ్ పంత్ ఆటపై తీవ్ర ప్రభావం చూపినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. టి20 ఫార్మాట్‌కి ఆయన ఆట శైలి సరిపోదని చాలా కాలంగా విమర్శలు ఉన్నాయి. ఈ సీజన్‌లో పంత్ తన అత్యంత కనీస ఫార్మ్‌ను ప్రదర్శించారు. కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయాలు కూడా ఆశ్చర్యపరిచే విధంగా ఉన్నాయి. దీనివల్ల ఆయన్ను విడుదల చేసి, కొత్త నాయకుడిని తీసుకోవాలని LSG యోచించవచ్చు. పంత్ అనుభవం ఉన్న ఆటగాడు అయినా, ఇప్పటి ప్రదర్శనను బట్టి చూస్తే, అతని ధరతో పోల్చుకుంటే విలువ తక్కువే.

3. వెంకటేష్ అయ్యర్

IPL 2025 వేలంలో రూ. 23.75 కోట్లు వెచ్చించి కోల్‌కతా నైట్ రైడర్స్ వెంకటేష్ అయ్యర్‌ను తీసుకుంది. కానీ, ఆయన ప్రదర్శన మాత్రం అత్యంత నిరాశాజనకంగా మారింది. ఈ సీజన్‌లో ఆయన చేసిన 142 పరుగులు, 20.28 సగటుతో వచ్చాయి. ఇది KKR కు పెద్దగా ఉపయోగపడలేదు. భారీ ధర పెట్టుబడితో అతనిపై ఉన్న అంచనాలు సఫలీకృతం కాలేదు. కాబట్టి KKR అతన్ని విడుదల చేయాలని నిర్ణయం తీసుకోవచ్చు.

4. ఇషాన్ కిషన్

ఇషాన్ కిషన్ SRH తరఫున ప్రారంభ మ్యాచ్‌లో శతకంతో ఆకట్టుకున్నా, తర్వాతి మ్యాచ్‌ల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. రూ. 11.25 కోట్ల ధరతో తీసుకున్నా, అతని సీజన్ స్కోరు 231 పరుగులకే పరిమితమైంది (సగటు: 25.66). ఆ ప్రారంభ శతకమే మొత్తం పరుగులలో సగభాగం 45.88%. మిగిలిన మ్యాచ్‌ల్లో పూర్తిగా వైఫల్యం. SRH లో నంబర్ 3 ప్లేస్‌కు తగిన ఆటగాడు కాకపోవడం స్పష్టంగా కనిపించింది. అందుకే %బా=ఒ% అతన్ని విడుదల చేసి మరొక సరైన ప్లేయర్‌ను తీసుకునే అవకాశముంది. ఈ నాలుగుగురు భారత స్టార్ ప్లేయర్లు భారీ ధరలకు కొనుగోలు అయినా, వారు చూపించిన ప్రదర్శన ఆ అంచనాలను అందుకోలేదు. అందుకే, వచ్చే సీజన్‌కి ముందుగా జట్లు వీరిని వదిలేసే అవకాశాలు ఉన్నాయి. ఇది మినీ వేలానికి లేదా పెద్ద ట్రేడింగ్‌కు దారి తీసే అవకాశం ఉంది – ముఖ్యంగా సాంసన్ CSK లో చేరితే పెద్ద షాక్ ట్రేడ్‌గా మారవచ్చు!



# సినిమా చిత్రం

## స్పై యూనివర్స్ ప్యాక్ రిపీట్.. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో?



యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఆ యూనివర్స్ నుంచి ఇప్పటికే పలు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించాయి. ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3.. స్పై యూనివర్స్ లో భాగంగా రూపొంది మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు యష్ స్పై యూనివర్స్ లో భాగంగా వార్-2 సినిమా థియేటర్స్ లో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. బాలీవుడ్ ప్రముఖ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. నటించిన ఆ మూవీ ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తవ్వగా.. మేకర్స్ తాజాగా టీజర్ ను రిలీజ్ చేశారు. టీజర్ లో మన తారక్ పవర్ ఫుల్ గా కనిపించారు. నా గురించి తెలియదేమో.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. గెట్ రెడీ ఫర్ ద వార్ అంటూ ఎన్టీఆర్ చెబ్బుతున్న డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలతో టీజర్ అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాపై ఓ రేంజ్ లో అంచనాలు పెంచుతోంది. ఒక్కసారిగా అందరి దృష్టిని సినిమా వైపు తిప్పుకుంది టీజర్. అదే సమయంలో సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. స్పై యూనివర్స్ స్టారర్ ప్యాక్ మరోసారి రిపీట్ అయిందని నెటిజన్లు చెబుతున్నారు. సాధారణంగా యష్ స్పై యూనివర్స్ లోని సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. ఇద్దరూ స్టార్ నటులు లీడ్ రోల్స్ పోషిస్తారు. హీరోయిన్ బికినీ సీన్, బ్రిడ్జ్ పై నుంచి రైలుపైకి దూకే సీన్ కచ్చితంగా ఉంటాయి. ఇద్దరు నటులు పారాచూట్‌లతో విమా నం నుండి దూకే సన్నివేశంతోపాటు గాలిలోకి దూకి ఒకరి ముఖాలు ఒకరు చూసుకునే సీన్ కంపల్సరీగా ఉంటుంది. ఇప్పుడు వార్-2లో ఆ సీన్స్ అన్నీ ఉండనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. హృతిక్ రోషన్ తోపాటు జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరూ స్టార్ నటులే. కాబట్టి మళ్లీ స్టారర్ ప్యాక్ రిపీట్ అయినట్లు ఉంది. ఇంతకుముందు స్పై యూనివర్స్ లో వచ్చిన పఠాన్, టైగర్ 3, వార్ లో కూడా సేమ్ సీన్స్ ఉన్నాయి. త్వరలోనే యూనివర్స్ నుంచి ఆల్ఫా మూవీ రానుంది. అందులో కూడా తమ స్టారర్ ప్యాక్ ను మేకర్స్ రిపీట్ చేస్తారేమో చూడాలి. మరి ఇప్పటికే వచ్చిన మూవీస్ హిట్ అవ్వగా.. ఇప్పుడు వార్-2ను ఆడియన్స్ ఎలా ఆదరిస్తారన్నది హాట్ టాపిక్. మరేం జరుగుతుందో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

## లాడెన్ డాక్యు సిరీస్ ఇన్‌స్టంట్ హిట్ కారణం?




ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలన్నది భారతీయుల నినాదం. దీనిని ప్రతిబింబిస్తూ, ఇటీవల ఆపరేషన్ సిందూర్ ని చేపట్టి దాదాపు 100 మంది కఠోరమైన పాకిస్తానీ ఉగ్రవాదుల్ని మట్టుపెట్టింది భారతీయ సైన్యం. ఉగ్రవాదులకు ఉగ్రవాద దేశాలకు తాము వ్యతిరేకం అని చెప్పుకునే అగ్రరాజ్యం అమెరికా కూడా ఆపరేషన్ సిందూర్ దెబ్బకు గడగడలాడింది. అమెరికా ఇంతకుముందు ఒసామా బిన్ లాడెన్ లాంటి కరుడుగట్టిన ఉగ్రవాదిని వెంటాడి వేటాడి చంపిన సంగతి తెలిసిందే.

తమ దేశ విమానాశ్రయాల్లో ముస్లిములను ప్రత్యేకంగా స్క్రుటినీ చేసే అమెరికా, ఇప్పుడు ముష్కర ఉగ్ర దేశం పాకిస్తాన్ కి అండగా నిలుస్తూ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. దీనిపై భారత్ లోలోన మరుగుతోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో, ఇండియా- పాక్ వార్ జరుగుతున్న సమయంలో ఒసామా బిన్ లాడెన్ వేట ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీ సిరీస్

%-%అమెరికన్ మ్యాన్‌హంట్: ఒసామా బిన్ లాడెన్%-% నెట్ ఫ్లిక్స్ లో విడుదలైంది. ఈ సిరీస్ ఇండియాలో ఇన్ స్టంట్ హిట్ అయింది. ఓవైపు వార్ జరుగుతుండగా, లాడెన్ సిరీస్ ని చూసేందుకు భారతీయులు అమితాసక్తిని కనబరిచారు. అయితే ఈ వెబ్ సిరీస్ చూస్తున్నంత సేపు అమెరికాను ముప్పు తిప్పలు పెట్టిన ఉగ్రవాది లాడెన్ భారతీయులకు హీరోగానే కనిపించాడు. ఉగ్రమూకల్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కి మద్దతునిస్తున్న అమెరికా కచ్చితంగా విలన్ లాగే కనిపిస్తోంది. అమెరికాలోని భారతీయుల్ని పదే పదే హింసిస్తున్న అధ్యక్షుడు ట్రంప్ కూడా మరో ఉగ్రవాదిలాగే కనిపిస్తున్నాడు. అందువల్ల కూడా లాడెన్ హీరో అయ్యాడు. అతడు 9/11 దాడులతో అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ని కుప్పకూల్చడం ద్వారా ప్రతీకారం తీర్చుకున్నాడు. అయితే ఇలాంటి ఉగ్రదాడులను ఎప్పుడూ వ్యతిరేకించే భారత్ సైతం ఇప్పుడు అమెరికా చర్యలను హర్షించలేని పరిస్థితి. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ అధ్యక్షుడు

అశ్రఫ్ కంటే కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమాదకరంగా కనిపిస్తున్నాడని విశ్లేషిస్తున్నారు. ట్రంప్ వల్ల భారతదేశానికి కలిగే నష్టం ఉగ్రదాడిని మించినది అని కూడా విశ్లేషిస్తున్నారు. ఈ సమయంలో అమెరికా దూకుడుకు ముకుతాడు వేసేందుకు తిరిగి ఇండియా సరైన ప్రణాళికతో ముందుకు రావాల్సి ఉంటుంది. ఇండియా- పాక్ యుద్ధం సమయంలో లాడెన్ డాక్యు సిరీస్ ని రిలీజ్ చేయడంలో నెట్ ఫ్లిక్స్ టైమింగుని కొనియాడకుండా ఉండలేం. ఈ సిరీస్ పుణ్యమా అని భారతదేశంతో అమెరికా స్నేహం ఎలాంటిదో కూడా బయటపడింది. ఇప్పుడు భారత్ విశ్లేషించుకునే పనిలో పడింది.

## పోస్టర్‌తోనే సునామీ సృష్టించిన ఎన్టీఆర్




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ ఏమేం వస్తాయా అని ఎదురుచూస్తున్న తారక్ ఫ్యాన్స్ కు ముందుగా ఎన్టీఆర్‌నీల్ సినిమా నుంచి ఓ పోస్టర్ వచ్చింది. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి చిత్ర యూనిట్ ఓ పవర్‌ఫుల్ స్టిల్ ను రిలీజ్ చేస్తూ ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ ను తెలియచేసింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేయబోతున్నాడని ముందు నుంచి చెప్తూనే వస్తున్నారు. ఎన్టీఆర్ నీల్ సినిమాలో ఫ్యాన్స్ కు గూస్‌బంప్స్ ఇచ్చే ఎలిమెంట్స్ చాలానే ఉండనున్నాయని కూడా మేకర్స్ ఇప్పటికే చెప్పారు. ఇక పోస్టర్ విషయానికొస్తే ఇందులో ఎన్టీఆర్ బ్లాక్ అండ్ బ్లాక్ ట్రాక్ సూట్ లో చాలా సన్నగా మునుపెన్నడూ లేనంత స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రను నీల్ నెక్ట్స్ లెవెల్ లో డిజైన్ చేశాడని, ఎన్టీఆర్ ను నీల్ సరికొత్తగా ప్రెజెంట్ చేయబోతున్నాడని రిలీజ్ చేసిన పోస్టర్ మరియు చిత్ర యూనిట్ చెప్తున్న దాన్ని బట్టి అర్థమవుతుంది. వాస్తవానికి మేకర్స్ ఈ సినిమా నుంచి ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ముందుగా గ్లింప్స్ ను రిలీజ్ చేద్దామనుకున్నారు కానీ తర్వాత ఎన్టీఆర్ బాలీవుడ్ లో హృతిక్ రోషన్ తో కలిసి నటించిన వార్2 సినిమా నుంచి గ్లింప్స్ రిలీజవుతున్న సందర్భంగా దీన్ని వాయిదా వేశారు. వార్2 నుంచి గ్లింప్స్ లేకపోతే ఎన్టీఆర్ నీల్ సినిమా నుంచి గ్లింప్స్ ను రిలీజ్ చేయాలని ఎప్పుడో నీల్ ప్లాన్ చేసుకుని ఓ వీడియోను కూడా కట్ చేయించారని టాక్ వినిపించింది. రీసెంట్ గానే కర్ణాటకలోని మంగుళూరు దగ్గర ఓ కీలక షెడ్యూల్ ను పూర్తి చేసుకున్న ఎన్టీఆర్‌నీల్ సినిమా వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటూ ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన తర్వాతి షెడ్యూల్ మొదలుకానుంది.

## బికినీలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్.





సోషల మీడియా ప్రపంచంలోకి అడుగుపెట్టిన ప్రతి సెలెబ్రిటీ తన ఫొటోలతో నెట్టింట్లో ట్రెండ్ అవుతుంటారు. అలాంటి వారిలో టాప్ లిస్ట్‌లో నిలిచే పేరు పూజా హెగ్డే. ఎప్పుడూ గ్లామర్ గౌన్లు, ట్రెండీ డ్రెస్సులతో అభిమానులని మెస్మరైజ్ చేసే పూజా.. ఇప్పుడు చీరకట్టులో ఎంతో డిఫరెంట్‌గా కనిపించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా పూజా హెగ్డే షేర్ చేసిన ఫొటోషూట్ లో ఆమె నీలం రంగు చీరను ధరించి పక్కకు కూర్చొని పుస్తకం చదువుతూ కనిపించింది. ఈ వింటేజ్ క్లాసిక్ స్టైల్‌లో పూజా మోడ్రన్ లుక్‌కు పూర్తిగా భిన్నంగా కనిపించింది. చీరలో ఆమె గ్లో, ఆమె చూపులో ఆ డెప్త్.. అన్నీ కలిపి వింటేజ్ ఫిల్మ్ స్టిల్‌లా చూపిస్తున్నాయి. ఆమె హెయిర్ స్టైల్, జ్యువెలరీ కూడా సంప్రదాయాన్ని చూపిస్తూ, అద్భుతంగా కలిపాయి. పూజా హెగ్డే కెరీర్ గురించి చెప్పాలంటే.. మోడలింగ్‌తో కెరీర్ మొదలుపెట్టి తమిళ సినిమా ద్వారా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో 'ఒక లైలా కోసం', 'ముకుంద' వంటి సినిమాల్లో కనిపించి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'దువ్వాడ జగన్నాథం', 'అల వైకుంఠపురములో', 'అరవింద సమేత' వంటి సూపర్ హిట్ సినిమాలతో తనను హీరోయిన్ గా నిలబెట్టుకుంది.

తెలుగుతో పాటు హిందీ సినిమాల్లో కూడా పూజా కెరీర్ నిర్మాణం జరుపుతోంది. బాలీవుడ్‌లో 'హౌస్‌ఫుల్ 4', 'సర్కస్' లాంటి సినిమాల్లో నటించింది. అయితే కొంతకాలంగా ఆమెకు సరైన బ్రేక్ లేకపోవడంతో, కథలు ఎంపికలో కాస్త జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పూజా కొన్ని తమిళ, హిందీ ప్రాజెక్టులతో పాటు ఓ భారీ వెబ్‌సిరీస్‌కూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో గ్లామర్ షూట్లు కాకుండా ఇలాంటి క్లాసిక్ లుక్స్ షేర్ చేస్తూ పూజా ట్రెండ్ మార్చాలని చూస్తోంది. ఆమె చీరలుక్‌కి నెటిజన్ల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు బికినీ లో కూడా పూజా మెస్మరైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక"బికినిలో కంటే చీరలోనే అందంగా ఉన్నావ్" అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు.



## సింపుల్ ఫ్రాక్‌లో గుండెలు మరిగిస్తోంది




ఒకే ఒక్క పేరు.. ఇప్పుడు అన్ని ఇండస్ట్రీలను మరిగిస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్ని చోట్లా ఈ నామధేయమే పదే పదే వినిపిస్తోంది. అంతగా తన ప్రతిభ, డ్యాన్సులతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ పేరు శ్రీలీల. ఒక తెలుగమ్మాయి ఈ స్థాయిలో దూసుకెళ్లడం అన్నది మునుపెన్నడూ లేదు. కెరీర్ ప్రారంభించిన చాలా తక్కువ సమయంలో స్టార్ డమ్ అందుకున్న ఏకైక తెలుగు బ్యూటీగా గొప్ప గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ సరసన రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తోంది. ఆషిఖి ఫ్రాంఛైజీ సినిమా కాదు కానీ, ఇంచుమించు అదే షేడ్స్ తో కొత్త కథలో నటిస్తోందని కథనాలొచ్చాయి. శ్రీలీలకు ఇది బాలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా మారుతుందని కూడా అంచనా వేస్తున్నారు. మొదటి సినిమా సెట్స్ లో ఉండగానే, బాలీవుడ్ లో మరో సినిమాకి సంతకం చేసిందని కథనాలొచ్చాయి. మాస్ జాతర, పరాశక్తి, లెనిన్ అనే మూడు చిత్రాల్లోను నటిస్తోంది. మరోవైపు సోషల్ మీడియా ఫోటోషూట్లు, మ్యాగజైన్ కవర్ షూట్లతోను శ్రీలీల దూసుకెళుతోంది. తాజాగా %-%ఓపెన్ మ్యాగజైన్%-% శ్రీలీల ముఖ చిత్రంతో ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ ఫోటోషూట్ లో శ్రీలీల స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేసింది. సింపుల్ ఫ్రాక్ లో ఈ బ్యూటీ కట్టి పడేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ నుంచి యూనిక్ ఫోటోగ్రాఫ్ వైరల్ గా మారుతోంది.

## తమ్ముడుకి దిల్ రాజు మెరుగులు..!



దిల్ రాజు బ్యానర్ నుంచి ఒక సినిమా వస్తుంది అంటే ఆ సినిమాకు అన్నీ తానై చూసుకుంటాడు దిల్ రాజు. కథ విని ఓకే చేసినప్పటి నుంచి షూటింగ్ లో ప్రతిదీ ప్రత్యేకంగా చూస్తాడు. అంతేకాదు సినిమా అవుట్ పుట్ ని కూడా అంచనా వేస్తాడు. ఎడిటింగ్ రూం లో ఫైనల్ మిక్సింగ్ లో రిలీజ్ ముందు ప్రమోషన్స్ ఇలా దిల్ రాజు అంటే నిర్మాతగా కాదు సినిమాకు అన్ని క్రాఫ్ట్ లో పనిచేసే ఒక టెక్నీషియన్ గా ఉంటాడు. ఎందుకంటే డబ్బులు పెట్టేది తనే కాబట్టి ఆయన అంత జాగ్రత్త పడటంలో తప్పులేదు. ప్రస్తుతం దిల్ రాజు బ్యానర్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ సినిమాలు వస్తున్నాయి. అందులో నితిన్ హీరోగా వస్తున్న తమ్ముడు కూడా ఉంది. దిల్ రాజు బ్యానర్ లో ఆస్థాన దర్శకుడు అయిన వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తమ్ముడు సినిమా వస్తుంది. ఈ సినిమా విషయంలో దిల్ రాజు చాలా నమ్మకంగా ఉన్నాడు. సినిమాలో నితిన్ తో పాటు ఒకప్పటి హీరోయిన్ లయ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. సినిమాలో మేజర్ హైలెట్స్ లో ఆమె రోల్ కూడా ఒకటని అంటున్నారు. తమ్ముడు సినిమా నుంచి రీసెంట్ గా ఒక స్పెషల్ టీజర్ రిలీజైంది. అందులో పాత్రలను పరిచయం చేసి సినిమా ఎలా ఉండబోతుందో అని రుచి చూపించారు. ఐతే దిల్ రాజు ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. సినిమా దాదాపు పూర్తి కాగా దిల్ రాజు తుది మెరుగులు దిద్దుతున్నారని తెలుస్తుంది. నితిన్ ఈమధ్య సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి కాబట్టి తమ్ముడు సినిమాతో అతనికి హిట్ ఇవ్వాలని చూస్తున్నాడు దిల్ రాజు. అందులో భాగంగానే సినిమాని ప్రత్యేక శ్రద్ధతో తెరకెక్కిస్తున్నారట. నితిన్ కూడా తమ్ముడు సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది. ఇదే కాదు నితిన్ నెక్స్ట్ వేణు డైరెక్షన్ లో చేస్తున్న ఎల్లమ్మ సినిమా కూడా దిల్ రాజు నిర్మాణంలోనే వస్తుంది. సో తమ్ముడు హిట్ ఆ సినిమా మీద కూడా ఇంపాక్ట్ కలిగిస్తుంది కాబట్టి ముందు రిలీజ్ కాబోతున్న తమ్ముడు సినిమా మీద దిల్ రాజు స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. మరి ఫైనల్ గా ఈ తమ్ముడు ఏం చేస్తాడో చూడాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620